నాలుగు పేజీలు ఐ.జి 0-1-0

గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

హైదరాబాద్ 12-6-54 శనివారం

గోలకొండపత్రిక
సంవత్సర చందా ఐ.జి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ „ 13-0-0
మూడు మాసముల „ „ „ 6-12-0

మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.

మేనేజరు

స్థాపితము 1925
రిజిష్టరు నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

సంపుటము 7
సంచిక 135

102127

అలీపూర్ బాంబు కేసు డాక్యుమెంట్లు ప్రదర్శన

కలకత్తా, జూన్ 11

బ్రిటిష్ పరిపాలనను అంతమొందించేందుకు తలపెట్టబడిన ప్రథమ విప్లవప్రయత్నం అలీపూర్ బాంబు కేసుకు చెందిన డాక్యుమెంట్లు, శ్రీ అరవిందుని రచనల స్వాధీనతలు, యీనెల 12,13 తేదీల్లో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రదర్శనలో ప్రదర్శింపబడగలవు. రాష్ట్రంలో వివిధరంగాలఅభివృద్ధిని సూచించే యీప్రదర్శనం యీడెన్ గార్డెన్స్‌లో ఒక టెంటులో ఉంటుంది. కలకత్తాహైకోర్టు అనుమతితో అలీపూర్ బాంబుకేసు డాక్యుమెంట్లుబహిరంగంగా మొట్టమొదటి సారిగా ప్రదర్శింపబడుతున్నాయి.

కుల వర్గ తత్వ రహితసమాజస్థాపనకైకృషి అవసరం

ఉభయ కార్పొరేషన్ల లీసీకరణ

రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని మేయర్ శ్రీ ధరణీధర సంఘీ ప్రకటన

హయిద్రాబాదు, జూన్ 11

హైదరాబాద్ సికింద్రాబాద్ కార్పొరేషన్‌లను కలిపివేసే విషయమై హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ హైదరాబాద్ మేయర్ శ్రీ ధరణీధర సంఘి తెలియబరిచారు. స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాల్‌రావుఎక్బోటే ఉభయకార్పొరేషన్‌లను కలిపివేయాలని తలపోస్తున్నారనీ ఉభయ కార్పొరేషన్‌లకు చాలావరకు సామ్యముండనీ అయినా యీ విషయం ఇంకా ప్రాథమికదశలోనే ఉందనీ చెబుతూ యీ కార్పొరేషన్‌ల లీసీకరణపై తన అభిప్రాయం వివరించ నిరాకరించారు.

ఈసాయింత్రం విలేఖరులగోష్ఠిలో ఆయన గతమూడేళ్ళుగా హైదరాబాద్ కార్పొరేషన్ ప్రజాస్వామ్య సంస్థగా మారి ప్రజలకు ఎంత కృషి చేసిందీ మేయర్ శ్రీసంఘీవివరించారు.

ఈయేడాది బడ్జెట్‌లో డ్రయినేజి వాటర్‌కూలర్, ఇతర ఆరోగ్యకార్యక్రమాల విషయంలో కృషికై 17లక్షలు కేటాయింప బడ్డాయి. కార్పొరేషన్ అధీనంలో ఉన్న ప్రాంతాలకు నూతనంగా చేరిన నాటి అభివృద్ధికై లక్ష రూపాయలు వర్క్స్‌కమిటీ అవసరాలకై 9 లక్షల రూపాయలు వెచ్చింపబడగలవని శ్రీ సంఘీ అన్నారు.

నగరంలో పౌరులకు పాలుసప్లయి చేయడానికి ఒక డైరెక్షరాన్ని స్థాపించేందుకు తలపోసి కార్పొరేషన్ అందుకై ఎస్టిమేట్లను తయారుచేసింది. సాలార్‌జంగ్ మ్యూజియం ప్రాంతాలలో2లక్షల ఖర్చుతో స్విమ్మింగ్‌పూల్ నిర్మించాలని నిశ్చయింప బడింది. కార్పొరేషన్ తలపెట్టిన మాస్టర్ ప్లాన్ నిమిత్తం మూడున్నర లక్షలను రాష్ట్రప్రభుత్వం నుండి పొందింది.

రోడ్ ట్రాన్స్‌పోర్టు శాఖ ద్వారా లభించే లాభాలను కార్పొరేషన్లకు, మున్సిపల్ కమిటీలకు కొంత పంచడానికి ప్రభుత్వం సిద్ధాంతరీత్యా అంగీకరించినట్లు నేడు శ్రీ ధరణీధరసంఘి తెలిపారు. లక్షన్నరవ్యయంతో మోతీమార్కెట్‌ను పునర్నిర్మించడానికి కార్పొరేషన్ నిశ్చయించి తదవసరమైన స్థలాన్ని సేకరిస్తున్నదని మూడు లక్షల వ్యయంతో రంగమహల్ రోడ్‌లో ఒక పండ్ల బజారు కూడా నిర్మించే ఉద్దేశం ఉందనీ శ్రీ సంఘీ అన్నారు.

సికింద్రాబాద్ కార్పొరేషన్ తగు విధంగా కలిగి రానందున ఆ కార్పొరేషన్ పన్ను విధింపు ఉద్దేశం వదలివేయబడింది. కార్పొరేషన్ ఆధ్వర్యాన ప్రస్తుతం 6 వయోజన రాత్రి పాఠశాలలు, 10 సాంఘిక విద్యాకేంద్రాలు నడుపబడుతున్నాయి. ఇళ్లకట్టుకోడానికి అనుమతులు రుతూ చేరిన 1727 దరఖాస్తుల్లో 33 నిరాకరింపబడ్డాయి. నగరంలో రక్షణాదృష్ట్యా 20 గృహాలు పడగొట్ల బడ్డాయి.

'కాంగ్రెసు ప్రభుత్వానికి బానిస'

పురుషోత్తమ దాస్ టాండన్ ఆరోపణ

ముసూరీ, జూన్ 11

మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఎం.పి. (కాం) సోమవారంనాడు యిక్కడ మాట్లాడుతూ 'కాంగ్రెసు-ప్రభుత్వానికి బానిస' అయినదని ప్రకటించారు

సేవాదళ కార్యాంపువద్ద వక్తగా కాన్పు ఎగురవేస్తున్న శ్రీ టాండన్ ఇంకా ఇలా అన్నారు: 'నేటికాంగ్రెసు గతంలోకాంగ్రెసువలెలేదు. గనుక నేను పత్రికాప్రకటనం చేయడంలో పూర్వము పొందిన ఆనందాన్ని పొందజేయలేకున్నాను''.

ప్రజలను మరచిపోయిన కాంగ్రెసు మంత్రుల్ని విమర్శించి 'వారు భవనాలపట్ల ప్రేమ కనబరుస్తున్నారు'' అని అన్నారు.

శ్రీ శంకరదేవ్ కెనడా ప్రయాణం

హయిదరాబాద్, జూన్ 11

సమాజసేవాశాఖ ఉపమంత్రి శ్రీ శంకర్‌దేవ్ కెనడాకు వెళ్ళుతారు. కెనడాలో జరుగనున్న ప్రపంచసమాజ సేవా మహాసభలో వీరుపాల్గొంటారు. జూన్ 5 వ తేదీనుండి 12 వ తేదీవరకు వీరి లేమి కారణంచే ఈశాఖ నిర్వహణ కార్యక్రమము సోషల్‌సర్వీసెస్ మంత్రి గారికే తెలుపబడుతాయి అని ప్రభుత్వ ప్రెస్‌నోట్‌ద్వారా తెలుస్తున్నది.

గూడ్సుబండిలో దొంగతనం

సికింద్రాబాద్, జూన్ 11

లింగంపల్లి సనాత్‌నగర్‌ల మధ్య గూడ్సుబండిలో జరిగిన దొంగతనపు సంఘటన సందర్భంలో పట్టుబడని ఒక గుడ్డలబేలు రైల్వే పోలీసులచే కనుగొనబడినది,

8 గుడ్డల బేళ్ళలో 7 నుండుగానే పట్టుబడినవి.

ఈగుడ్డల బేళ్ళ విలువ 12 వేల రూపాయలు.

ఉస్మానియా వైద్య కళాశాల

జూన్ 16 న తిరిగి తెరువబడుతుంది.

[4 వ పేజీ పరువాయి]

డా॥ రాజేంద్రప్రసాద్, డా॥ఎస్. రాధాకృష్ణ, విజయలక్ష్మీపండిట్: డా॥ పట్టాభి సీతారామయ్య, మౌలానా అబుల్‌కలాం ఆజాద్, వి. వి. గిరి, ఆర్. వి. శుక్లా, కె. వి. రంగారెడ్డి, ఎస్. కె. పాటిల్, ఎన్. సంజీవరెడ్డి గార్లు.

నేడు రాంకోటీలోని మహిళా నవజీవన మండలి భవనంలో ప్రారంభమైన అఖిలభారత ముదిరాజ మహాసభకు హైదరాబాద్, బొంబాయి, నాగపూర్, ఖాండేష్, పూనా, మద్రాసు తిరుచ్చి, మైసూరు, ఆంధ్రప్రాంతాల నుండి 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈక్రిందివారినుండి శుభాభినందనలు చేరాయి.

మంత్రి శ్రీ ఎక్బోటే ఉద్ఘాటన

కల్లుగీత సత్యాగ్రహ ప్రారంభం

గుంటూరులో ఇద్దరి అరెస్టు, 7 సంవత్సరాల కఠినశిక్షవిధింపు

గుంటూరు, జూన్ 11

మాజీ కల్లుగీత పనివారి సత్యాగ్రహం నేడిక్కడ ప్రారంభమైంది. ఈ వేళ మద్యనిషేధాన్ని ఉల్లంఘించి కొత్తపేటేశ్వరరావు, నాగేశ్వరరావు అనువారు రెండుయీతాలచెట్లకు కల్లుగీశారు.

రామమూర్తి కమిటీ సిఫారసును ఆంధ్ర ప్రభుత్వం అమలుపరచనందుకు నిరసనగా జూన్ 5 న జిల్లా కల్లుగీత పనివారల సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం యీ సత్యాగ్రహం ప్రారంభమైంది.

నేడు కల్లుగీసిన ఇద్దరిని పోలీసులు అరెస్టుచేసి అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ పి. వి. సుబ్బయ్య పంతులు ముందుకు తేగా వారికి మద్యనిషేధ చట్టపు సెక్షన్ (1) డి ని ఉల్లంఘించినందుకు రెండేళ్ళ కఠినశిక్ష విధించబడింది.

ఇక్కడికి 20 మైళ్ళ దూరాన గల మోపుకూరు మరి ఇతర పోట్లకూడా యీ కల్లుగీత పనివారి సత్యాగ్రహం ప్రారంభమైనట్లు తెలుస్తున్నది.

పంచాయితీలు పనిచేసే విధం

ఎ.ఐ.సి.సి. కి ప్రదేశ్ కాంగ్రెసు సూచనలు

హయిద్రాబాద్, జూన్ 11

హయిద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ రాష్ట్రంలో పంచాయితీ విధానం పనిచేసే విధానంపై వివరాలను సేకరిస్తున్నది. ఇవి ఎ.ఐ.సి.సి.కి పంపించబడుతవి.

పంచాయితీలు పనిచేసే విధానంపై తమ అభిప్రాయాలను తెలిపి వాటి సక్రమ పరిపాలనా నిర్వహణకు సూచనలు ఇవ్వాల్సిందిగా ఎ. ఐ. సి. సి. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను కోరింది. ఎ.ఐ.సి.సి. వర్కింగ్‌కమిటీ ఈసందర్భములో డా॥ కె.ఎన్. కట్జూ అధ్యక్షుడుగా ఒక ఉపసంఘాన్ని నియమించింది.

జూన్ 20 వ తేదీకి పి.సి.సి. తన సూచనల్ని పంపిస్తుంది.

హయిద్రాబాదు జిల్లా భారత్ సేవక సమాజకమిటి

హయిద్రాబాదు, జూన్ 10

ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావుగారి అధ్యక్షతనహనుమాన్ టేక్‌డీలో జరిగిననభలో, హయిద్రాబాదు జిల్లా భారత్ సేవక సమాజకమిటి యొక్కటి ఏర్పడినది. ఈ క్రిందివారు ఈ కమిటీలోగలరు. మిస్టర్ ఫీయాజ్ జాన్‌స్టన్-కన్వీనరు, బి గ్యాన్ దాస్ జాస్వీన్ జాయింట్‌కన్వీనరు.

మెంబర్లు: శ్రీసరచరణ్ దాస్ సెక్రెటరీ శ్రీమతి అమీనాబాక్వి శ్రీ బకరాలీఖాన్, నవాబ్ అబ్దుల్‌ఖాన్, పండిత్ శ్రీపాదదేవ్ శాస్త్రి, శంభూలాల్ డంగోరియా, భగవాన్‌దాస్ మిశ్రాగార్లు.

యూనిట్ లీడర్లు:- మిస్టర్ కె. గోపాలరెడ్డి (మహబూబ్), ఎలసింగ్ నరసింగరావు (మేడ్చెల్), కె. పుల్లారెడ్డి (తూర్పు డివిజన్), కాకోండ రామయ్య (పడమరడివిజన్), వెంకట కృష్ణభర్గ (ఇబ్రాహీంపట్నం), రాధాకృష్ణదోషి (సికింద్రాబాదు), జలాలుద్దీన్ (హైదరాబాదు) గార్లు.

ప్రత్యేకతలను స్థిరపరుస్తూ వెనుకబడిన తత్వాన్ని శాశ్వతం చేయరాదని వివరణ

హయిద్రాబాద్, జూన్ 11

"ఎటువంటి దోపిడీపద్ధతులూ లేకుండా సాధ్యమైనంత త్వరలో కుల, వర్గ రహిత సమాజస్థాపనకే ప్రభుత్వం పనిచేస్తున్నది. కుల, వర్గ తత్వాలను జ్ఞప్తికితెస్తూ వెనుకబడిన వర్గాలవారికి ప్రత్యేకతను చూపించడం ద్వారా కులవర్గతత్వాలకు ఎక్కువకాలం ప్రాణంపోసి కాపాడడం మంచిదికాదు. ఏదో ఒకకులానికో,వర్గానికో ప్రత్యేకతత్వాలు కల్పించడం ద్వారా సమాజంలో ప్రత్యేకతత్వాన్ని సృష్టించడం పనికి రాదు" అని యీ సాయింత్రం మహిళా నవజీవనమండలి భవనంలో అఖిలభారత ముదిరాజ మహాసభను ప్రారంభిస్తూ స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే అన్నారు.

సమాజంలోని ఏ యే వర్గాలకు కులాలకు యే అవసరాలున్నాయో ప్రత్యేకంగా వెనుకబడిన తరగతుల అవసరాలే మిటో హయిద్రాబాద్ ప్రభుత్వం గుర్తెరిగియే యున్నందున వెనుకబడిన తరగతులలో చెందిన ముదిరాజకులానికి అవసరమయిన విషయాలను కూడా తెలిసిఉందనీ శ్రీ ఎక్బోటే అన్నారు. వెనుకబడిన తరగతులంటే ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడినతరగతులనీ, కేటి కింద 500 లక్షలు మందిగల 799 షెడ్యూల్డు కులాలు 179 లక్షలవరకూగల షెడ్యూల్డు కొండజాతులవారు, 546 లక్షలవరకు మిగిలిన వెనుకబడిన ప్రజ ఉన్నారనీ, వీరి అభివృద్ధికి చాలా వరకు కృషిజరుగుతున్నదనీ ఆయన అన్నారు. త్వరాత ఆయన వెనుకబడిన తరగతుల వారిఅభివృద్ధికై రాష్ట్రప్రభుత్వం కావించినకృషిని ఈవిధంగా వివరించారు.

గత యేడాది వెనుకబడిన తరగతుల విద్యార్థుల స్కాలర్ షిప్పుల నిమిత్తం 19 లక్షలు వినియోగమయ్యాయి. వీనిలో 10 లక్షలు ప్రాథమిక విద్యార్థాయిలో 3 లక్షలు మాధ్యమిక 3 లక్షలు ఉన్నతవిద్యాస్థాయిలో మరి 15 వేలు అదనంగా విశ్వవిద్యాలయ సాయిలో ఖర్చయ్యాయి. లక్షా 56 వేలు పరీక్షఫీజులు పుస్తకాలు, పారిశ్రామిక పాఠశాలకు సంగీత నృత్యపాఠశాలలకు వివిధ స్కాలర్‌షిప్పుల రూపంలోను మరో లక్ష ట్యూషన్ ఫీజులక్రింద వెచ్చించబడ్డాయి. ప్రయివేటు హాస్టల్స్‌కు రు. 147296 లు, షెడ్యూల్డుకాస్టు ట్రస్టుఫండ్ హాస్టల్స్‌కు రు 355000 లు ఖర్చయ్యాయి. ఈ వెనుకబడిన తరగతుల విద్యాభివృద్ధికై రాష్ట్రప్రభుత్వం 25 లక్షలు ఖర్చుపెట్టింది. ప్రభుత్వోద్యోగాల్లోకూడా 18 వంతుల సీట్లు వెనుకబడినతరగతులవారికి కేటాయింపబడ్డాయి.

సాంఘిక సేవాశాఖకూడా సముచిత కృషిచేసింది. ఈ యేడు బాలుర త్రవ్వకానికి 2 లక్షలు, గృహనిర్మాణానికి లక్షా 75 వేలు, విద్యాసౌకర్యాలకు 62 వేలు, పరిశ్రమలేర్పరచి వైద్యసహాయంచేసి సాంస్కృతిక కార్యక్రమాలేర్పాటు చేయడానికి మరో లక్ష కేటాయింపయ్యాయి.

దీనినిబట్టి చూస్తే ప్రభుత్వం వెనుకబడిన తరగతులవారికై తగు కృషి మాత్రం కొరతలేకుండా చేస్తున్నదనే చెప్పవచ్చు.

ఇండోచైనాలో శాంతి స్థాపనకు ఇండియా పాత్ర అత్యవసరం

ఆర్. జి. కేసీ అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 11

ఇండోచైనాలో శాంతిస్థాపనకుగాను అవసరమయ్యే ఏ సమష్టి పరిశీలక సంఘంలోనైనా ఇండియాప్రాతినిధ్యం అత్యవసరమని నేడు కరాచీ మీదుగా జెనీవావెళ్ళుతూ ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి ఆర్.జి. కేసీఅన్నారు ఇండోచైనా సమస్యా పరిష్కారంలో ఆసియారాజ్యాలుపూనుకోడం, అందులో ముఖ్యంగాఇండియావంటి రాజ్యము పూనుకోడంఅవసరమనీ అదికాక పాశ్చాత్య రాజ్యాలు ఈ సమస్యను గురించి హామీఇచ్చిపనిచేయడం హాస్యాస్పదమనీ కేసీ అభిప్రాయాన్ని వెల్లడించాడు. తాను నెహ్రూతో మాట్లాడిన విషయాలన్నీ జెనీవా సమావేశంలో పాల్గొంటున్న పెద్దలకు వివరిస్తాననీ, తాను జెనీవాలో కృష్ణమీనన్‌ను కూడాకలుస్తానని కేసీ తెలిపాడు. ఆగ్నేయాసియా పరిస్థితిని గురించి ప్రధాని నెహ్రూ అభిప్రాయానికీ, ఆస్ట్రేలియా ప్రభుత్వ అభిప్రాయానికీ భేదంకనిపించడంలేదని ఆతడు నేడు తిరిగి వక్కాణించాడు.

ఆర్.జి. కేసీ నేడు జెనీవా వెళ్ళుతూ విమానాశ్రయంలో తననుకలిసిన విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు.

"ఏ సంఘటన జరిగినా, ప్యారిస్‌లో ఫ్రెంచి ప్రభుత్వంపతనమయినా జెనీవా సమావేశం సాగిపోవాలిసిందే. ఇండోచైనాలోని లావోస్, వీట్నాం, కాంబోడియాల భవిష్యత్తు కల్లోలితంగాఉంది. ఈ కలోనియల్‌పద్ధతే నచ్చడములేదు. బయటినుండి మరోప్రభుత్వాన్ని ఈప్రాంతాల ప్రజలనెత్తిన ఎక్కించడమే ఈకలోనియల్‌జంక్రొత్త స్వరూపం. వీట్నాంప్రజలకు లావోస్ కాంబోడియా ప్రజలకూ తేడాఉంది. లావోస్ ప్రజలు నయాం ప్రజలకు దగ్గరలో ఉంటారు. కాంబోడియాప్రజలు ఇండియా తత్వానికి చెందినవారు. త్వరలోనే ఈ మూడు ప్రాంతాలకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటించాలదని భావిస్తున్నాను. వీట్నాం కోర్కెపై వీట్నాంలో ఫ్రెంచి వారుండనచ్చు. కానిమైనారిటీ రక్షణ పేరుతో లావోస్ కాంబోడియాలలో కమ్యూనిస్టులు ఉండడం సబబుకాదు. నెహ్రూతో సంప్రతించినందువలన జెనీవాలోపెద్దలకు అంగీకారయోగ్యమయ్యే పరిష్కారమార్గం లభించిందా లేదా అనే సమాధానం చెప్పాల్సివస్తే లభించిందనేఅంటాను'.

రాష్ట్ర శాసనసభ్యుల అభిప్రాయాలు తెల్పాలి

విశాలాంధ్ర నిర్మాణం విషయమై శ్రీదేవులపల్లిరామానుజరావుగారి ప్రకటన

హైద్రాబాద్, జూన్ 11

హయిద్రాబాదు విభజన, విశాలాంధ్ర నిర్మాణం విషయమై మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి పూర్వం జరిగినట్లుగా శాసనసభ్యుల అభిప్రాయాన్ని కనుగొనాలనీ అందుకుగాను పి.సి.సి. ప్రాంతీయడెలిగేట్ల సమావేశాలవంటివే ఎంఎల్.ఏల సమావేశాలుజరిపి వారి దృక్పథాలను ప్రభుత్వం తెలుసుకోవాలని కోరుతూ విశాలాంధ్రమహాసభ కార్యకర్త సభ్యులు ఆంధ్రసారస్వత ఉపాధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు నేడొక ప్రకటనకావించారు. తెలంగాణ కాంగ్రెసు డెలిగేట్లు 107 గురిలో 44 గురు హాజరై అందులో 31 మంది రెండు తెలుగురాష్ట్రాలు కావాలనీ, 13 గురు విశాలాంధ్రకావాలనీ కోరడం సమగ్ర ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించడం కాజాలదనీ ఆయన అభిప్రాయపడినారు.

తెలంగాణ డెలిగేట్లలోని భేదాభిప్రాయాలసుసంగతీనుండి రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ రాష్ట్రవిభజనకే వెనుకకు నెట్టివేయవచ్చునని అదే జరిగితే ఆ బాధ్యత కాంగ్రెస్‌దే అవుతుందనీ అసలే కేంద్ర మంత్రులు రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్‌సభ్యులు వ్యక్తిగతంగా హయిద్రాబాద్ విభజనకు వ్యతిరేకులు గనుక యీ రెండు తెలుగురాష్ట్రాలవాదం రాష్ట్రవిభజనకే ఎసరుతేవడానికి ఉపయోగపడుతుందనీ శ్రీ రామానుజరావుగారు అన్నారు.

నేడు శ్రీ రామానుజరావుగారు మరొక ప్రకటనకావిస్తూ విశాలాంధ్రలో ఉర్దూస్థానాన్ని శంకింపనక్కర్లేదన్నారు. విశాలాంధ్ర మహాసభాధ్యక్షులు శ్రీ కాళేశ్వరరావుగారు కూడా రాజ్యాంగబద్ధంగా ఉర్దూకు తగినస్థానం విశాలాంధ్రలో ఉండవలదనీ అలాగే కర్ణాటక, మహారాష్ట్ర హిందీభాషలకు కూడా లభిస్తుందనీ తెలిపిన విషయాన్ని అదే విషయము మెమోరాండంలో కూడా పేర్కొనడం జరిగిందనీ ఆయనన్నారు.

"ఉర్దూభాష ఆంధ్రరాష్ట్రంలో కూడా విద్యావిధానంలో తగు స్థానాన్ని పొందిఉంది. హైద్రాబాద్ ప్రభుత్వంకూడా ఉర్దూను గుర్తించింది. అందువల్ల విశాలాంధ్రలో ఉర్దూ భవిష్యత్తునుగురించి భయపడనవసరంలేదు. పోలీసు చర్యతర్వాత ఆంధ్రసారస్వత పరిషత్తు శ్రీ తణికెళ్ళ వీరభద్రుడు వంటి పెద్ద లనాయకత్వాన అప్పటి ఉస్మానియా విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు నవాబ్ అలీయావర్‌జంగ్‌ను కలిసి మాతృభాషలకు తగిన ప్రాధాన్యం ఉండాలని కోరడంలో ఉర్దూకు కూడా సముచిత స్థానం ఉండడానికి ఉద్దేశించిందనీ ఆంధ్ర విశ్వవిద్యాలయం రంభంలో డా॥ సి. ఆర్, రెడ్డి మాతృభాషలో విద్యాబోధన అమలు జరిగే సమయానికి ఉర్దూకు కూడా తగు స్థానం యివ్వబడాలనీ ఉదహరించిన విషయాలను పేర్కొంటున్నాను. ఉర్దూ ప్రజలు సంతృప్తి చెందడాన్ని యీ వివరణ చాలుననుకుంటాను.' అని శ్రీ రామానుజరావుగారు తన ప్రకటనలో అన్నారు.

ప్రత్యేక తెలంగాణ అవసరం

హైద్రాబాద్ రాష్ట్ర మజ్దూర్ సంఘం మెమోరాండం

హయిదా బాద్, జూన్11

హైద్రాబాద్ రాష్ట్ర మజ్దూర్ సంఘం రాష్ట్రపునర్నిర్మాణకమీషన్‌కు మెమోరాండం సమర్పిస్తూ రాష్ట్రవిభజన జరుగాలనీ తర్వాత తెలుగుజిల్లాలతో కలిసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమేర్పడాలనీ కోరింది. ప్రజలు ప్రాతికూల్యం తెలుపుతున్నప్పటికీ తెలంగాణాను ఆంధ్రతో కలిపి విశాలాంధ్ర ఏర్పాటు చేయబడితే యిరుప్రాంతాల ప్రజలకు అసౌఖ్యం విద్వేషం తప్పవని యీ మెమోరాండంలో హెచ్చరించ బడింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రములో తెలంగాణములోని 9 జిల్లాలు బిదర్, గుల్బర్గా, రాయచూర్, నాండేడ్ జిల్లాల్లోని తెలుగు ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని బస్తర్, చాందాలుకలిసి ఉండాలని మజ్దూర్ సంఘం మెమోరాండంలో సూచించింది. నందికొండ ప్రాజెక్టు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అధీనం ఉండేట్లుగా ఆంధ్రరాష్ట్రంలోని కొంతభాగం కూడా ఇందులో చేర్చబడాలని కోరబడింది.

ఈ రెండు తెలుగురాష్ట్రాలునమిష్టి ప్రమోజనాలకు సమష్టి సుహృద్భావానికి కృషి చేయవలసి ఉంటుందనీ పాదుపుకొరకు రెండు రాష్ట్రాలకు ఒక గవర్నరు ఉండవచ్చునని మెమోరాండంలో ఉంది.

ఈ మెమోరాండం పూర్తిగా శ్రీ బి. ఎస్. మహదేవసింగ్ అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నదిగా ఉంది.

ఈ మెమోరాండంపై అధ్యక్షుడు ఎస్. బి. గిరి, కార్యదర్శి కె. సోమయాజులు, నూకల సత్యనారాయణమూర్తిగార్లు సంతకాలుంచారు.

సేటు లైబ్రరీలో బాల విభాగం

హయిద్రాబాద్, జూన్ 11

పన్నెండు సంవత్సరముల వయస్సులోపు పిల్లల ఉపయోగార్థమై ఆసఫియా స్టేట్ లైబ్రరీలో పిల్లల విభాగాన్ని పెట్టుటకు యేర్పాట్లు పూర్తి చేయబడినవి. ఈవిభాగం 1954జూన్ 12వ తేదీనుంచి పనిచేయనారంభిస్తుంది శుక్రవారాలలోతప్ప మిగతా ఇతర దినాలలో ఈ విభాగం ఉదయం 9 గంటలనుంచి రాత్రి 7 గంటలవరకు శుక్రవారాలలో మధ్యాహ్నం 3 గం॥ నుంచి రాత్రి 7 గంటలవరకు తెరువబడి ఉంటుంది.

బోయిగూడ పల్లివద్ద బస్సుప్రమాదం

21 మందిగల పెండ్లిపార్టీ వారందరికీ గాయాలు

సికింద్రాబాదు, జూన్ 11

గతరాత్రి పెండ్లి ఇంటినుండి తిరిగి వస్తున్న పెండ్లివారు 21 మంది ప్రయాణముచేస్తున్నమోటారుకారు బోయిగూడ పల్లివద్ద ప్రమాదానికి గురైకేలక్రిందులైనందున పెండ్లికూతురు, పెండ్లి కుమారునితో పాటు 21 మంది గాయపడినారు.

ఈప్రమాదం సందర్భంలో పెండ్లివారంతా భయోత్పాతంతో ఆర్తనాదం చేయగా చుట్టుపక్కలవారువచ్చి అందరినీ కె.ఇ.యం. ఆసుపత్రిలో చేర్చారు. ఇద్దరికి మాత్రం ఎముకలు విరిగాయి. మిగిలినవారందరు అదృష్టవశాత్తు కొద్ది పాటి గాయాలతో తప్పించుకోగలిగారు.

విశాలాంధ్ర సదస్సు స్థలం మార్పు

హయిద్రాబాద్, జూన్ 11

తెలంగాణ ఆంధ్రమహాసభప్రధాన కార్యదర్శి శ్రీ రావి నారాయణరెడ్డి ఎం.పి. ఇలా వ్రాస్తున్నారు:

[redacted]

వలసివచ్చిందని ప్రకటించడాని విచారిస్తున్నాము. మహాసభజరిగే [redacted]ళం మార్చుమీనుకో కార్యకర్తలు తథంగా ఉంటాయని ప్రజలుగమనించ కోరుతున్నాము. ఈమహాసభ [redacted] క్రమం ప్రకారం జూన్ 13,14 తేదీలలోనే జరుగుతుంది''.

విశాలాంధ్ర సదస్సు

వివేకవర్ధనీ కళాశాలనుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్సుకు స్థలం మార్పు

హయిద్రాబాద్, జూన్ 11

తెలంగాణ ఆంధ్రమహాసభప్రధాన కార్యదర్శి శ్రీ రావి నారాయణరెడ్డి ఎం.పి. ఇలా వ్రాస్తున్నారు:

[redacted]

భూదాన ఉద్యమ వార్తా చిత్రం

జయప్రకాశ్, అగర్వాల్ సందర్శనం

బొంబాయి, జూన్ 11

ప్రజా సోషలిస్టు నాయకులు జయప్రకాశ్ నారాయణ్, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. అగర్వాల్‌గారలు నేటిఉదయం ఫిల్మ్ డివిజన్ కార్యాలయం సందర్శించారు. అక్కడ వారికి భూదాన ఉద్యమం, దాని పురోగతిపై వార్తా చిత్రం చూపబడింది.

భూదాన కృషికి జీవదాన మొసగిన శ్రీ జయప్రకాశ్ ఈ వార్తా చిత్రంపట్ల చాల శ్రద్ధ కనబరిచారు.

అంతర్జాతీయ జె కల్చరల్ కార్డు

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్)

జూన్ 11

కౌన్సిల్ ఆఫ్ యూరప్‌లో సభ్యత్వముగల 15 దేశాలలోను కల్చరల్ ఐడెంటిటీ కార్డు గల వారెవరయినా అది చూపిన వెంటనే గౌరవింపబడుతారు. ఈ కార్డుగలవారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించబడుతాయి. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, [illegible] కారులకు, శిల్పులకు, గ్రంథకర్తలకు, పరిశోధకులకు ఈ కార్డులు అందుబాటులో ఉంటాయి. ఈ పథకంలో పాల్గొనే దేశాలు వేటిలోనైనా నివసిస్తున్న చిత్రకళా ప్రదర్శనశాలలోను, ఆర్ట్ గేలరీలలోను, గ్రంథాలయాలలోను, ఇతర సాంస్కృతిక కేంద్రాలలోను ఈ కార్డులు వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించబడుతాయి.

గోలకొండపత్రిక

జయ సం॥ జ్యేష్ఠ శు॥ 11 శనివారం

జాతీయ ప్రణాళిక సర్టిఫికేట్లు

కొత్తఢిల్లీ, జూన్ 11

ఒకేసారి 10 రూపాయలు, 10 రూపాయలుఖర్చుపెట్టి జాతీయప్రణాళిక సర్టిఫికేట్లను కొనజాలనివారి సౌకర్యార్థం పోస్టాఫీసులలో అణా, బేడ, పావలా ఖరీదుచేసే జాతీయపొదుపుల స్టాంపులను అమ్మడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఆస్టాంపులనుపోస్టాఫీసులలో ఉచితంగాఇచ్చే నేషనల్ సేవింగ్సు కార్డులమీదఅంటించవచ్చును. అంటే అట్టినాలు తిడవకు అణా లేక బేడ, లేక పావలా ఖరీదుచేసే బిళ్ళలను కొని ఆ కార్డుమీద అంటించవచ్చును. ఆవిధంగా ఆ కార్డుమీద అంటి చిన బిళ్ళలవిలువ 5 రూపాయలకు గాని 10 రూపాయలకుగాని అయినతర్వాత ఆకార్డును జాతీయప్రణాళిక సర్టిఫికేటుకు మార్చుకోవచ్చును.

జాతీయ ప్రణాళిక సర్టిఫికేట్లు విక్రయించబడుతున్నంత కాలం ఈస్టాంపులు విక్రయించబడతాయి. ఒకటిగాని అంతకుమించిగాని కార్డులమీద అంటించబడిన సేవింగ్సు స్టాంపులు విలువ 25 లేక 50 రూపాయల వరకూ పెరిగితే, వాటిని అదేవిలువ గల జాతీయ ప్రణాళిక సర్టిఫికేటుక్రింద మార్చుకోవచ్చునని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

మలేరియా నివారణ

కొత్త తపాలా ముద్రలు

న్యూఢిల్లీ, జూన్ 11

మలేరియానివారణోద్యమ ప్రచార వారం సందర్భంగా క్రొత్త తపాలా ముద్రను వాడుక చేయాలని తంతి తపాలాశాఖ నిర్ణయించింది. ఈ సందర్భంలో "అఖ్ నే ఖ్ మే ఫుహార్ కరా లీజియే, ను లేరియా కో దూర్ భగాదియే" అని హిందీలోను, "గెట్ యువర్ హాండ్స్ స్ప్రెడ్, కీప్ అవుట్ మలేరియా" అని ఇంగ్లీషులోను కలకత్తా, మద్రాస్, అంబాలా, లక్నో, నాగపూర్, బొంబాయి, పాట్నా, షిల్లాంగ్, కటక్, కర్నూల్, హయిదరాబాదు, ఢిల్లీ, జయపూర్, తపాలా ఆఫీసులలో పోస్టుచేయబడిన వస్తువులపై నిన్నటాలు ముద్రించబడుతున్నవి. [illegible] 12 వ తేదీ వరకు అమలులో ఉంటుంది.

విదేశాలకు తపాలు

బొంబాయి, జూన్ 11

[illegible] ఇండోనేషియా, ఇండోచైనా ఫిలిప్పీన్సు బ్రిటిష్ ఉత్తర బోర్నియో హాంకాంగ్‌లకు తపాలు జూన్ 14 వ తేదీన బొంబాయి రేవునుంచి బయలుదేరే పి అండ్ ఒ ఆర్. యం. యస్ "కోర్సూన్" నౌకలోపంపబడుతుంది. జూన్ 12 వ తేదీ సాయంత్రం 6 గంటలవరకు బొంబాయిచేరుకొనే తపాలు నౌకలో స్థలాన్నిబట్టి అందులోపంపబడుతుంది.

... ...

ఇండియా నుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజీ దీవులకు పంపబడే విదేశ తపాలు జూన్ 16 వ తేదీన బొంబాయినుంచి పి అండ్ ఓ ఆర్. యం. యస్ "హిమాలయ" నౌకలో పంపబడుతుంది. జూన్ 15 వ తేదీ సాయంత్రము 6 గంటల వరకూ బొంబాయి చేరుకొనే తపాలు పోటు నుబట్టి ఆ నౌకలో పంపబడుతుంది

... ...

ఇండియానుంచి పశ్చిమ పాకిస్థాన్ (పార్సెళ్ళు మాత్రమే), ఇరాక్, ఇరాన్‌లకు పంపబడే విదేశతపాలు బొంబాయి నుంచి జూన్ 17 వ తేదీన పి.బి.యం.యస్ డరెస్సా నౌకలో పంపబడుతుంది. జూన్ 16 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ బొంబాయి చేరుకొనే తపాలు పోటునుబట్టి ఆ నౌకలో పంపబడుతుంది

గొప్ప వేలం

గణఫౌండరి వద్ద చిరాగ్ ఆలి సందులో నెం॥ B-I-209 గల 4 పక్కా బంగళాలు మంచి వసతులు గలిగినవి 1954 జూన్ 13 వ తేది ఆదివారము నాడు ఉదయం 9 గం॥ కు రఖము చెల్లించినచో స్వాధీన పరచుటకు వేలం వేయబడును.

మెజెస్టిక్ ఆకనర్స్
మొజంజాహీ మార్కెట్,
హయిదరాబాదు-ద.
Khan and Sons

ఇండోచైనా సమస్య

జెనీవా సమావేశం గనుక విఫలమైతే ఎట్టి దారుణ ఫలితాలు ఏర్పడగలవో, తృతీయ ప్రపంచయుద్ధం సన్నిహితమై మానవ విధ్వంసకాండ విజృంభించి ఎంతటి తీవ్రపరిణామాలు కలుగనున్నవో సంప్రదింపులలో పాల్గొంటున్న ఉభయ పక్షములు గుర్తెరుగనివికావు. ఈ సంప్రదింపులేగనుక విఫలము అయిన, ఇండోచైనా యుద్ధంలో అమెరికా జోక్యం కలిగించుకొనవలసిరావడం, అటు రష్యాగూడా యుద్ధరంగంలోకి దిగడము తథ్యం. ఆగ్నేయ ఆసియా రాజ్యాల రక్షణవ్యవస్థకై అప్పుడు అధిక కృషి జరుగగలదు. అందువల్లనే అంతర్జాతీయ పరిస్థితులు క్లిష్టం కాకుండా శాంతి పరిపోషింపబడాలని, ఈ సమస్య యుద్ధంద్వారా కాక సంప్రదింపులద్వారానే పరిష్కరింపబడవలెనని ప్రపంచ శాంతికాముక ప్రజ కోరుతున్నది. ఇండోచైనాను గూడా చూస్తూ చూస్తూ మరొక కొరియానో లేక ఇంకా అంతకన్నా భీకర సంగ్రామ జ్వాలలకో ఎఱ అవడాన్ని కోరేవారు ఎవరు?

జెనీవా సంప్రదింపులలో ప్రధాన భూమికను వహిస్తున్న ఫ్రాన్సు వియత్‌మిన్‌లు పీటికి మద్దతు ఇచ్చే రాజ్యాలు తాము ఈ సమస్యను శాంతియుతంగానే పరిష్కరించుకొనదలుస్తున్నామని పదే పదే ప్రకటిస్తున్నాయి. కాని ఈ ప్రకటనలు వేరు జరిగేది వేరు. చెప్పేవి ధర్మపన్నాలయినా, దూరేవి దొమ్మరి గుడిసెలన్నట్లుగా ఉంది వ్యవహారము. జెనీవా సంప్రదింపులు ప్రారంభమై ఇన్నాళ్ళయినా, ఉభయ పక్షాలు ఏకాభిప్రాయానికి రావడమంటూ జరుగడం లేదు. ప్రతిష్టంభనలపై ప్రతిష్టంభనలు ఏర్పడుతున్నాయి. ఒక ముడి విచ్చగానే మరొక పీటముడి తయారవుతున్నది. ఇండోచైనాలో యుద్ధ విరమణకై ఒకరు తయారుచేసిన పథకాన్ని ఇంకొకరు తిరుగగొడుతున్నారు. వారిదాన్ని వీరు కాదంటున్నారు. వీరిదాన్ని వారు కాదంటున్నారు.

నిజాయతీతో నిష్పాక్షికంగా ప్రవర్తించడం, ప్రపంచ శాంతి మానవకల్యాణం కొరకు స్వంత లాభాన్ని కొంత అయినా మానుకొనడం జరుగనప్పుడు ఎత్తుకు పైఎత్తులు సహజము. ఇండోచైనాలో యుద్ధ విరమణకై ఉభయ వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధం విరమించడం, దాని తర్వాత అసలు సమస్యాపరిష్కారానికి కృషి చేయడం అవసరమై ఉన్నది. అయితే ప్రస్తుతం సాగుతున్న యుద్ధం విరమింపబడిన తర్వాత తిరిగి చాటుమాటు ప్రయత్నాలు చేసుకొని మళ్ళీ పోరాటానికి దిగకుండా చూడవలెనుకదా? ఇందుకై ఒక యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘమంటూ అవసరమై ఉన్నది. ఈ సంఘంలో ఏయే రాజ్యాలు ఉండాలి, ఈ సంఘపు బాధ్యతలు—అధికారాలు యేమిటి? అనే విషయాలు తేల్చుకోబడాలి.

యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో ఉండవలసిన రాజ్యాలగూర్చే పెద్ద పేచీ ఏర్పడ్డది. ఇందులో ఏయే రాజ్యములు ఉండాలనే విషయం ఉభయ పక్షాలకు వివాదకరమై ప్రతిష్టంభన ఏర్పడినది. ఇదే ప్రధానమైన విషయం. ఈ సంఘములో ఉండవలసిన రాజ్యాలు యేవో నిర్ణయింపబడిన తరువాత సంఘపు హక్కులు-బాధ్యతల తేల్చడం ఏమంత కష్టమైన పని కాదు. కమ్యూనిస్టుచైనా ఏర్పరచబడవలసిన ఈ సంఘానికి కొరియాలో యుద్ధ విరమణ పర్యవేక్షణకై ఏర్పరచబడిన తటస్థరాజ్యాల సంఘమునకు సాపత్యాన్ని పెడుతున్నది. ఇండోచైనా యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో కమ్యూనిస్టు రాజ్యాలకు స్థానం ఉండవలెనని పట్టుదల. ఫ్రాన్సు ఇందుకు అంగీకరించడంలేదు. ఇక రాజీ ఏవిధముగా సంభవం?

కొరియా కొరకు ఏర్పరచబడిన తటస్థరాజ్యాల సంఘములో ఇండోచైనాకు యేర్పరచవలసిన దానిని పోల్చవలసిన అవసరం లేదు. యునైటెడ్‌స్టేట్సు యుద్ధ విరమణ పర్యవేక్షణకు సమితినో లేక కొలంబో సభలో పాల్గొన్న దేశాలనో అంగీకరించుమని సూచించినది. కమ్యూనిస్టు చైనాకు సమితిపై విశ్వాసం లేకుంటేలేకపోవచ్చును కాని కొలంబో సమావేశంలో పాల్గొన్న దేశాలగు ఇండియా, పాకిస్థాన్, బర్మా, సిలోన్, ఇండోనీషియాలగూర్చి అధిక ఆక్షేపణ ఉండరాదు. బహుశః వీటినిగూర్చి కమ్యూనిస్టుచైనాకు ఆక్షేపణ లేదేమో? ఇంతకన్నా యుద్ధ విరమణ పర్యవేక్షణకై తటస్థమైన-నిష్పాక్షికమైన దేశాలు ఇండోచైనా యుద్ధంలో స్వంత ప్రయోజనాలు లేనివి ఇంకేమున్నాయి. కాని వీటిలో కొన్నింటిపై అమెరికా పలుకుబడి కలదని చైనా అనుమానింపవచ్చును. అందువల్ల చైనా పేర్కొనే రాజ్యాలను గూడా పర్యవేక్షణ సంఘంలో చేర్చవలసిన అవసరము ఉండగలదు.

ఉభయ పక్షాలు శాంతి కోరుతున్నమాట వాస్తవమే. ఇవి నిజాయతీతో సంప్రదింపులు భగ్నమవకుండా ఏకాభిప్రాయానికి రావలసి ఉన్నది. అందువల్ల ప్రపంచ శ్రేయస్సు కొరకైనా ఇవి తమ స్వార్థాన్ని వీడి, ముందుకు రావలెను.

పాక్-అమెరికా సైనిక సంధి

నెహ్రూ ప్రసంగపు కరపత్రాలు

హయిద్రాబాద్, జూన్ 11

పాక్-అమెరికాల సైనిక ఒడంబడికపై ఇండియా పాకల స్నేహభావాంధవ్యాలు ఉండగల పరిస్థితులపై శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగాన్ని రాష్ట్రంలోని అన్ని భాషలలోనికి తర్జుమాచేసి కరపత్రముల ద్వారా పంచడమైనది. హయిద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీవారు ఈ కరపత్రాలను ప్రచురించారు.

ఈ కరపత్రాలు ప్రజలకు క్లుప్తంగా ఇప్పటి పరిస్థితులపై పాకిస్థాన్‌పట్ల భారతదేశైనిక్యరి మొదలైన విషయాలను తెలుపగలవని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రంగారెడ్డిగారాశిస్తున్నారు. కరపత్రంలోని తొలి వ్యాఖ్యయిలా తెలుపుతున్నది. నేటి ప్రపంచము యుద్ధ మేఘాలతో ఆవరించబడియున్నది. ప్రజాస్వామిక రాజ్యాలు శాంతిని స్థాపించ గోరుతున్నవి.

భారతదేశము శాంతిని కాంక్షించే దేశాలలో నొకటి తన యావచ్ఛక్తితో శాంతిని ప్రపంచానికందివ్వాలని ప్రయత్నిస్తున్నది. కాని అమెరికావంటి దేశాలు పాకిస్థాన్ మొదలైన దేశాలతో సైనికఒడంబడికలు చేసుకొనుటద్వారా యావత్తు ఆసియా యే యుద్ధ భూమిగ మార్చగల సూచనలగ పడుతున్నవి. పాకిస్థాన్‌లో తన సైనికులను కేంద్రీకరించడం ద్వారా అమెరికా యావదాశియాలోని శాంతికాముక రాజ్యాలను అశాంతిపాలుజేయజూచుచున్నది.

పాకిస్థాన్ తన స్వాతంత్ర్యాన్ని అమెరికాసైనికసంధికి కట్టబెట్టుచున్నది. ఈ సంవత్సరంమార్చి 1న పార్లమెంట్ వేదికపైనుండి శ్రీ నెహ్రూ ఈ సంధిని దేశంయావత్తూ వ్యతిరేకించాలనిఉద్ఘాటించి యున్నారు.

ప్రస్తుత భారత పాకిస్థాన్‌లనాస్తవిక బాంధవ్యాలు తెలుసుకోటానికి శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగం మార్గదర్శి కాగలదు. ఈ ప్రయోజనాన్ని సఫలం చేయుటకుగాను నెహ్రూగారి ప్రసంగాన్ని రాష్ట్రంలోని అన్ని భాషలలోనికి తర్జుమా చేయడమైనది. ప్రజలు ప్రజాసేవకులు ఈ కరపత్రములలోని శ్రీ నెహ్రూ అభిప్రాయాన్ని అవగాహన చేసుకోగలరుగాక.

—(ఎ-ఎక్-ఎస్)

ఆంధ్ర, హైద్రాబాద్ మహిళాభ్యున్నతి

శ్రీమతి సరోజమ్మ రెడ్డి పర్యటన

హయిద్రాబాద్, జూన్ 11

అఖిలభారత కాంగ్రెసు కమిటీ మహిళా నలహాసంఘం ప్రదేశ్ కమిటీల మహిళా శాఖలకు సాధ్యమైనంత ఎక్కువ సహాయం కలిగించడానికి మొత్తం భారతదేశాన్ని ప్రత్యేక జోన్లగా విభాగించింది. ఒక జోనులో సంఘంలోని ఒక సభ్యుని అజమాయిషీకింద ఉంచబడింది. తత్ఫలితముగా కేంద్ర ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె.సి.రెడ్డి సతీమణి శ్రీమతి సరోజమ్మ రెడ్డి ఆంధ్ర, హయిద్రాబాద్‌లకు నియమించబడ్డారు. ఆమె ఈ రెండు రాష్ట్రాలలో త్వరలో పర్యటన ప్రారంభించి మహిళలలో కార్యకలాపాలు పెంపొందునట్లు చూస్తారు.

భారతదేశంలో మలేరియా నివారణోద్యమం

న్యూఢిల్లీ, జూన్ 11

అమెరికా-భారతదేశాలు సంయుక్తముగా మలేరియానివారణకు పూనుకొని ఒకసంవత్సరం పూర్తయింది. ఈ పిడాదికాలంలోను 6 కోట్ల 50 లక్షల మంది గ్రామీణులు దోమలవల్ల సంక్రమించే మలేరియా వ్యాధినుంచి విముక్తులు చేయబడ్డారు. మలేరియా ప్రాంతాలలోనివసించే 20 కోట్లమందికి ఇప్పటినుంచి ఒక రెండేళ్ళకాలంలో మలేరియా వ్యాధినుంచి రక్షణ ఇవ్వబడుతుందని ప్రభుత్వ ప్రకటనలో తెలియజేయబడింది. ఇదేకాలంలో వ్యవసాయానికావలసిన కొత్త భూమికూడా లభ్యమౌతుంది. అమెరికా- భారతదేశాలనుంచి జరిగిన ఒప్పందంప్రకారం ఈ మూడేళ్ళపాటు అమలులో ఉంటే జాతీయ మలేరియా నివారణ కార్యక్రమం ప్రారంభించబడింది.

ఉపాధ్యాయుని కుర్చీలో కోతి

సిన్నార్, జూన్ 11

ఇక్కడొక ప్రాథమిక పాఠశాల తరగతిలోనికి ఒక కోతి వచ్చి ఉపాధ్యాయుని కుర్చీ నుండి నెట్టివేసి అందులో కూర్చున్నది.

ఈ కోతి పాఠశాల ఆవరణలోకివచ్చి ఆరుగురు విద్యార్థిని రక్కి తరువాత ఉపాధ్యాయుని ఎదుర్కొని ఆక్షేపకరం ఆక్రమించుకొన్నది.

తరువాత సిన్నార్ పోలీసులను పిలవగా వారు కోతిని పట్టుకొని భయకంపితులైన విద్యార్థులను శాంతింపజేశారు.

నగర ప్రాంతాలలో మలేరియా నిర్మూలన విధానం

యస్.డబ్ల్యు. నైప్ (మలేరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా)

నగరప్రాంతాలలోగాని గ్రామీణ ప్రాంతాలలోగాని మలేరియావ్యాధిని నిరోధించడానికి మలేరియాను వ్యాపింపచేసే దోమలను నిర్మూలించడం, ఆదోమ కుట్టకుండా తగిన రక్షణ చర్యలుతీసుకోడం అత్యంత ప్రధానమయినచర్యలు.

మలేరియాదోమలను నిర్మూలించడానికి మూడు పద్ధతులు అవలంబించబడుతున్నాయి. నివాసగృహములలో క్రిమిసంహారకౌషధాలను చల్లడం మొదటిది సాధారణంగా దోమలునివసించే స్థలాలలో విషపదార్థాలు చల్లబడుతాయి. మంచినీటిచెరువులలో నీటిపై భాగాన ఉండేనాచుమీదగాని ఆకులమీదగానిదోమలుగుడ్లుపెడుతాయి. ఆ గుడ్లలోనుంచిపిల్లలుబయటికిరాగానే క్రిమిసంహారకౌషధాలద్వారాఅవినాశనముచేయబడుతున్నాయి. నిరుపయోగమయిన గుంటలు, చెరువులు పూడ్చివేయడంద్వారా దోమల అభివృద్ధిని అరికట్టవచ్చును. పైన పేర్కొనబడిన మూడుపద్ధతులలో ఏప్రాంతంలో ఏది ఎక్కువ ప్రయోజనకరమో, ఏదితక్కువవ్యయంతో అమలుజరుపవచ్చునో నిర్ణయించుకొని ఆప్రకారం చేయవచ్చును.

గ్రామప్రాంతాలలో నివాస గృహాలు, పశువులకొట్టాలు, గోడలమీద ఈ క్రిమిసంహారక ఔషధాలు చల్లబడుతున్నాయి. ఇది చాల చవుకగా చేయగలిగిన పని. సగటుక ఒక్కొక్క ఇంటికి కొన్నిఅణాలు ఖర్చు అవుతుంది. ఒక్కొక్కఇంటికి సాలీనా రెండు లేక మూడుసార్లు ఈ మందులు చల్లబడుతున్నాయి. ఒక్కొక్కప్రాంతంలో గృహాలసంఖ్య ఎక్కువగా వున్నట్లయితే ఖర్చు కూడ పెరుగుతుంది. గ్రామప్రాంతాలకంటె పట్టణ ప్రాంతాలలోను, పట్టణ ప్రాంతాలకంటె ఎక్కువ నగరప్రాంతాలలోను ఖర్చు పెరుగుతూ వుంటుంది. మంచినీటి చెరువులలోను, గుంటలలోను వారానికొకసారి మందులు చల్లుతూ వుండాలి. అనేకచోట్ల అట్టిచెరువులు, గుంటలు వుండవచ్చును. అందువల్ల ఖర్చు బాగా కాగలదు.

అక్కడినుంచి మలేరియా వ్యాధి వ్యాపించడమనేది మలేరియా దోమల సంఖ్యనుబట్టి, ఆవ్యాధి వ్యాపించడానికిదోహదమిచ్చే పరిస్థితులమీద ఆధారపడివుంటుంది.

మలేరియా దోమలుమొక్క స్థావరాలకు చేరువలో సైనికదళాలుగాని, కార్మికదళాలుగానిమకాంచేస్తే వారికి మలేరియా విభిన్నంగా సోకేదీ పైన పేర్కొనబడిన ఘట్టాలలో వివరించబడింది. పైన పేర్కొనిన ఘట్టాలలో 6వఘట్టం ప్రారంభం కాకముందే ఆ సైనికదళంగాని కార్మికదళంగాని అక్కడినుంచి మకాం ఎత్తివేస్తే మలేరియా అక్కడ అంటువ్యాధిగా పరిణమించే అవకాశంకన్పించదు. వారిలో అదివరకే మలేరియాక్రిములుంటేతప్ప అవి అంటువ్యాధిగా పరిణమించదు. అలాకాక మలేరియావున్న ప్రాంతంలో అట్టిదళాలు మకాంచేస్తే 10 లేక 14 రోజులు గడిచినతర్వాత ఒక్క రాత్రిఅయినా మలేరియా అంటువ్యాధిగా పరిణమిస్తుంది.

రెవిన్యూ ఆఫీసరీ అడపుల శాఖామంత్రిగారు

1954 జూన్ 11 వ తేదినుంచి నాందేడు, పర్భనీ జిల్లాల్లో పర్యటించింది 1954 జూన్ 25వ తేదీనహయిద్రాబాదుకుతిరిగి వస్తారు.

జూన్ 15న పి.సి.సి కార్యవర్గ సమావేశం

సప్లిమెంటరీ మెమోరాండంను తయారు చేయడానికి

హయిద్రాబాదు, జూన్ 11

హయిద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం జూన్ 15వ తేదీన గాంధీ భవనంలో సమావేశమై మూడు ప్రాంతీయ ఉపసంఘాల నిర్ణయాల ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్‌కు సమర్పించే సప్లిమెంటరీ మెమోరాండంను తయారు చేస్తుంది.

జూన్ 8వ తేదీన తెలంగాణ ప్రతినిధులు చేసిన నిర్ణయాన్ని ప్రశ్నిసూ 13 మంది తెలంగాణ ప్రతినిధులు వ్రాసిన లేఖకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండా వేంకట రంగారెడ్డి గారు జవాబిచ్చారని తెలుస్తున్నది. ఆ విషయం కార్యవర్గ సమావేశం ముందుంచబడుతుందని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. తమ లేఖాంశాలు కార్యవర్గంచే చర్చించబడాలని ఆ లేఖలో సంతకాలు పెట్టిన వారు కోరారు.

ఈ మెమోరాండంను సమర్పించేగడువును జూన్ 20 వరకు పెంచవలసిందిగా పి సి-సి రాష్ట్రాలపునర్నిర్మాణ కమీషన్‌ను కోరింది.

చిన్న పరిశ్రమల అభివృద్ధి

ఇండియా ప్రభుత్వ నిర్ణయం

కొత్తఢిల్లీ, జూన్ 11

చిన్న పరిశ్రమలను గురించి పోర్టు ధర్మసంస్థ అంతర్జాతీయ ప్లానింగు జట్టువారు చేసిన సిఫారసులను ఇండియా ప్రభుత్వం పరిశీలించి ఈ క్రింది సిఫారసులను సాధ్యమైనంత త్వరలో అమలు పరచడానికి నిర్ణయించింది.

(1) చిన్న పరిశ్రమల అభివృద్ధికి శాలను ప్రాంతీయ సాంకేతిక శిక్షణ కేంద్రాలను నెలకొల్పడం. చిన్న పరిశ్రమల నిర్వహణలోను, పరిశ్రమల నభివృద్ధిచేయడంలోను అవితోడ్పడగలవు. (2) మార్కెటింగుసర్వీసు కార్పొరేషన్‌ను నెలకొల్పడం (3) ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్లప్రకారం సరుకు సప్లయి చేయడానికి ఒక చిన్న పారిశ్రామిక కార్పొరేషన్‌ను నెలకొల్పడం.

ఆ జట్టువారు చేసిన ఇతర సిఫారసులు ప్రభుత్వం ఇంకనూ పరిశీలిస్తున్నది. చిన్నపరిశ్రమల అభివృద్ధికి ఒక డైరెక్టరును, నియమించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. చిన్న పరిశ్రమల బోర్డునుకూడ నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. ఇండియా ప్రభుత్వంలోని పారిశ్రామికశాఖ ప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు. పైన పేర్కొనబడిన సంస్థల నిర్వహణలోను, ఆనంస్థల కార్యకలాపాలను సుసంఘటిత పరచడంలోను ఆబోర్డు తోడ్పడగలదు. పోనుపోను ఆబోర్డులో పెద్ద పరిశ్రమల ప్రతినిధులకు, చిన్న పరిశ్రమల ప్రతినిధులకు ప్రాతినిధ్య మీయబడుతుంది.

దక్షిణాఫ్రికా కాంగ్రెస్

మావ్ సేటుంగ్ సందేశం

కొత్తఢిల్లీ, జూన్ 11

దక్షిణాఫ్రికా కాంగ్రెసు 21మహాసభకు సందేశాన్ని పంపవలసిందిగా అఖిలభారతకాంగ్రెసుకమిటికివ్రాయబడిన లేఖను దక్షిణాఫ్రికా అధికారులు ఆపివేశారు.

దక్షిణాఫ్రికా కాంగ్రెసు వ్రాసిన ఈలేఖయందు ప్రజాస్వామిక హక్కులకు జాతివిచక్షణా నిర్మూలనకు తాము సాగిస్తున్న పోరాటానికి సహకారాన్ని వ్వవలసిందిగా కోరబడినది. ఇదిమహాసభ ప్రారంభమగుటకు కనెలరోజుల ముందే వ్రాయబడినా అది ఆపివేయబడినది. మహాసభ అక్కడజరిగిన తరువాత పంపబడినది.

దైనాప్రజా రిపబ్లిక్ అధ్యక్షుడు మావ్ సేటుంగ్ దక్షిణాఫ్రికా కాంగ్రెసుఅధ్యక్షునికి ఒక సందేశాన్ని పంపుతూ చైనాప్రజల పక్షాన, జాతివిచక్షణ అణచబడుటకు వ్యతిరేకంగా కాంగ్రెసు సాగిస్తున్నపోరాటాన్ని బలపరచగలమని, దక్షిణాఫ్రికాలోని భారతీయులు ఆఫ్రికనులు ఇతర వర్గముల వారిని శ్వేతజాతివారితో సహ సంఘటితపరచుటకై జరుగుతున్నకృషి విజయవంతం కావాలని ఆశించారు.

యు: పి. ఐ

ప్రజారోగ్యం : మలేరియా నివారణ

మలేరియావ్యాధి కలరా, ప్లేగు, మశూచికాలంతఉపద్రవకరంగా పైకి కన్పించకపోయినా, వాటికంటె కూడ మలేరియా నమ్మరానివ్యాధి ఎందువల్లనంటే పైమూడు వ్యాధులవల్ల మరణిస్తున్నవారి మొత్తం సంఖ్య మలేరియావల్ల ఇండియాలో మరణిస్తున్న వారి సంఖ్యలో నెయ్యోవంతు కూడ వుండదు. మలేరియా వల్ల మరణిస్తున్నవారిసంఖ్య అలావుంచి, మలేరియా తరుచుగా రానడంవల్ల రోగులు తడవతడవకూ బలహీనులై పోతూవున్నారు. ఇది ఇండియా ఆర్థిక సాంఘిక జీవితానికి తీవ్రమైన దెబ్బతీస్తున్నది.

నాట్లు సమయంలోను, కోతల సమయంలోను వ్యవసాయ పనులు ఎక్కువగా వున్నప్పుడు కూలీలు ఎక్కువ అవసరంగావుండే రోజులలోనే మలేరియా ఎక్కువ వ్యాప్తిలో వుంటుంది. వ్యవసాయమే ప్రధానంగాగల దేశాలకు మలేరియా గర్భనిరోధి అన్న మాట. కొన్ని సందర్భాలలో మలేరియా పీడకారణంగా కొన్నిప్రాంతాలలో భూములు సాగుచేయకుండా బంజర్లుగా వదిలిపెట్టబడుతున్నవి.

మలేరియా వచ్చిన వారికి మందకొడితనం, ఒకవిధమైన దిగులు ఏర్పడతాయి. ఉత్సాహం, చలాకీతనం నశిస్తాయి. మంచి పనివాడైన వ్యక్తికూడ పూర్వంచేసినంత పని చేయలేకపోవడమేగాక పని నాణ్యతకూడ తగ్గిపోతుంది. ఆవిధంగా మలేరియా పారిశ్రామిక పురోభివృద్ధికి తీవ్రమైన అవరోధం పర్వతాలవద్దగల గనుల పరిశ్రమలకు మలేరియా ఎక్కువ నష్టాన్ని కలిగిస్తున్నది.

ఇండియాలో ఇంజనీరింగు కార్యక్రమం (అంటే వంతెనలు, ఆనకట్టలు నిర్మించడం) మలేరియావల్ల ముందుకు సాగకుండా నిల్చిపోయిన సందర్భాలు అనేకం వున్నాయి.

బొంబాయి లోని అలెగ్జాండ్రా డాక్సునిర్మాణం, ఉత్తరప్రదేశ్‌లోని, శారదా కెనాల్ హెడ్‌వర్క్సు నిర్మాణం, మలేరియా జాడ్యంవల్ల కొంత కాలం నిల్చిపోయాయి. బెంగాల్-నాగపూరు రైల్వే లైనులోని రాయపూర్- విజయనగరం సెక్షను నిర్మాణం 40 సంవత్సరాలపాటు నిల్చిపోయింది. విద్యార్థులకు మలేరియారావడంవల్ల పాఠశాలలు ఖాళీ అయినవి. ఒకవేళ ఏ కొద్దిమందో పాఠశాలకు హాజరైనవారిలో చదువుకునే వారికి ఓపిక లేక పోవడం ప్రతినిత్యం చూస్తున్నవే.

మలేరియా ప్రజలకు కలిగిస్తున్న నష్టాలు ఈవిధంగా పేర్కొనవచ్చును.

'ప్రజలలో ఉత్పత్తి సామర్థ్యంనన్నగిలుతున్నది. అందువల్ల ఆదాయం తగ్గిపోతున్నది. మలేరియావున్నప్రాంతాలలో భూమి ధర తగ్గిపోతుంది. అక్కడ కూలీలు దొరకడమే కష్టం ఒకవేళ దొరికినా వారుగట్టిగా పని చేయలేరు. పని తొందరగా చక్కగా జరుగవలసిన సందర్భంలో ఆలస్యంగా, అపసవ్యంగా జరుగుతుంది. కార్మికులలో ఎక్కువమందికి మలేరియా రావడంతో పరిశ్రమలు నిద్రపోతాయి. శరీరంలో అస్వస్థతవల్ల బాలబాలికలు పాఠశాలలకు వెళ్ళక పోవడంవల్ల విద్యాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. మలేరియా ఒకేవ్యక్తికి తరుచుగా రావడంవల్ల అతని మానసిక శారీరక పటుత్వం తప్పుతున్నది.

నివారణ చర్యలు

మలేరియావ్యాధి దోమల ద్వారా వ్యాప్తి చెందుతున్నదని మేజరు రొనాల్డ్‌రాస్ కనుగొన్న తర్వాతకొన్ని సంవత్సరాల వరకూ ఇండియాలో దోమలను నాశనంచేయడమే నివారణ చర్యగా భావించబడింది. 1930 సంవత్సరం ప్రాంతంలో దక్షిణాఫ్రికాలో ప్రజలు నివాస గృహాలమీద క్రిమిసంహార ఔషధాలచల్లడంద్వారా మలేరియా అదుపులోకి తీసుకొనబడింది. తర్వాత ఈపద్ధతి ఇండియాలోకూడ అమలు జరుపబడింది. ఇండియాలో తొలిసారిగా 'డిడిటి'ని ఉపయోగించారు. ఇప్పుడు ఈపద్ధతి అనేక దేశాలలో అమలు జరుపబడుతున్నది. మారిషస్, ట్రాన్సువాల్, రోడీషియా, పోర్చుగల్, కోర్సికా, యుగోస్లావియా, గ్రీస్, సైప్రస్, సార్డీనియా, బోలీవియా, చిలీ, బ్రాజిల్, ఆర్జెంటైనా, బ్రిటిష్ గయానా, వెనిజులాలలో ఈపద్ధతి ఇప్పుడు అతి విజయవంతంగా అమలు జరుపబడుతున్నది.

మలేరియాప్రాంతాలలో నివసించే వారికి మలేరియా నిరోధకశక్తి ఏర్పడుకున్నదనీ, మలేరియా నివారణ చర్యలు తీసుకోడంవల్ల ఆశక్తి పోతుందని అంటూ వుంటారు. కాకపోతే

సౌకర్యాలు వృద్ధి అవుతున్న కొద్దీ ఆప్రాంతాలకు ఇతర ప్రజలు వస్తూ పోతూవుంటారు. కాబట్టి అదిసబలమైన వాదనకాదు. మలేరియా నివారణ చర్యలు అమలుజరపడంవల్ల మరణాల సంఖ్య తగ్గుతుంది. ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందిస్తే దేశంలో వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక ఉత్పత్తులు ఎక్కువై దేశసౌభాగ్యానికి తోడ్పడగలవు అదీగాక జనాభా విపరీతపెరుగుదల, పరిమిత కుటుంబాలు మొదలైన వాటికి సంబంధించిన విషయాలుపంచవర్ష ప్రణాళికలో చేర్చబడ్డాయి.

మలేరియా నివారణకు లోగడ తీసుకోబడిన చర్యలనుబట్టి మనంనేర్చుకోవలసిన గుణపాఠం ఏమిటంటే నివారణ చర్యలను విపరీతంగా సాగిస్తే కించిత్తు ప్రయోజనం లేకపోగా ధననష్టంకూడ సంభవిస్తుంది. అయితే అవి ఒక క్షణంలో విడువకుండా అమలు జరపాలి. ఆచరణలోని అనుభవాలదృష్ట్యా మార్పులు చేసుకుంటూ మలేరియా నిరోధక కార్యక్రమాన్ని అమలు జరుపాలి.

—: మేజర్ జనరల్
సర్ గోర్డన్ కోనెల్

లేఖావళి

హెచ్. పి. సి. సి. అధ్యక్షత

ఆర్యా!

ఈ నాడు మన రాష్ట్రములోఉన్న క్లిష్ట పరిస్థితులలో శ్రీ వెంకటరంగారెడ్డిగారు హైదరాబాద్ పి. సి. సి అధ్యక్షులుగా ఎన్నుకొనబడి మార్గజ్యోతి అయిరి. మొత్తం రాష్ట్రపర్యటన విరామము లేకుండ పర్యటించిరి.

వీరి నాయకత్వంలో తిరిగి హైదరాబాదు కాంగ్రెస్ పవిత్రమై పూర్వం కోల్పోయిన గౌరవ ప్రతిష్ఠలు సంపాదించుకుంటు అభివృద్ధిపొందుచున్నది. ఈరోజుల్ల

గ్రామ వార్తలు

వేంసూరుపట్టి కల్లుగీత పారిశ్రామిక సభ

మధిర, జూన్ 11

7-6-54 తేదీ సాయంత్రము కె. కాశీనాథంగారి (వరంగల్ జిల్లా అధ్యక్షులు) అధ్యక్షతన పై సభ జరిగినది.

ఈ మహాసభకు దాదాపు 300 మంది ప్రతినిధులు, పారిశ్రామికులు విచ్చేసిరి.

సభా పారంభకులు శ్రీయుత జలగం వెంకటరావుగారు మాట్లాడుతు పర్గుసుతం అమలులోఉన్న అబ్కారీ ఖానూనువలన కల్లుగీతపారిశ్రామికులు మధ్యవర్తులవలన పీడింపబడుచు బాధలకు గురిఅవుచున్నారనియు, ప్రజాప్రభుత్వపురోజుల్లో కూడ పూర్వపు ఖానూనునే అమలుజరుపుట శోచనీయమనియు, పారిశ్రామికులు తమబాగోగుల కొరకు సంఘటితపడి సంఘముల ద్వారా తమహక్కులను సాధించుకొనవలయునని నుడివిరి.

సిదప ఖమ్మం తాలూకా కల్లుగీత పారిశ్రామిక సంఘాధ్యక్షులయిన శ్రీ యస్. రామారావుగారు మాట్లాడిరి. అనంతరం మధిర తాలూకా కల్లుగీత పారిశ్రామిక సంఘాధ్యక్షులయిన బి. వెంకటప్పయ్యగారు మాట్లాడినారు.

సభాధ్యక్షులు కె. కాశీనాథంగారు ఉపన్యసిస్తూ మనసంఘంపూర్తిగా తాటి నెక్కే గౌడులశ్రేయోభివృద్ధికై పాటుపడుచున్నది. కాబట్టి యే రాజకీయ పార్టీలకు సంబంధంలేక అన్ని పార్టీలవారి ఆదరాభిమానములతో యీ జాతివారు పురోగమించవలయుననియు నుడివిరి. ప్రభుత్వమునకుగాని, గీత కార్మికునికిగాని నష్టములేని గౌడస్కీము ను అన్ని తాలూకా సంఘములవారు బలపరచి పతనమైపోవుచున్న పారిశ్రామికులను కాపాడవలయునని చెప్పిరి.

భాగవత జ్ఞానసప్తాహము

కొరివేముల, 8-6-54

భాగవత జ్ఞానసప్తాహము ది. 7-6-54 నుండి ది. 14-6-54వరకు కొరివేముల గ్రామమునకు నమీపమున నున్న క్షేత్ర వెంకటాపురము దేవస్థానములోనే రాఘవాచార్య గజేవల్లి విజయలక్ష్మిగారి ఆధ్వర్యమున కొరివేముల ఆస్తిక భక్తసమాజము వారిచే జరుపబడుచున్నది. కార్యక్రమము ప్రతినిత్యము పారాయణాదులు పూజ మహారుద్రాభిషేకము మొ॥ పురాణ నక్కాల క్షేపము ప్రవచనములు సంగీత విద్వాంసులచే హరికథ మొ॥ తందాన రామాయణ హరికథలు జరుగుచున్నవి. ఆఖరున బీదలకు అన్నదానము జరుపబడును. ది. 14-6-54 అవభృదస్నానము గోపాలకాలువ.

సాంస్కృతిక మహోత్సవాలు

మహబూబ్‌నగరం, 11-6-54

ఈ నెల 5వ తేదీ సాయంత్రం శ్రీ కొత్త శేషులు వైర్కెక్ హిందీ సేమీ మండలి అధ్యక్షతన స్టేషన్ జడిచర్లలో హిందీ అభిమానుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హైదరాబాద్ హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ కేమూరి ఆంజనేయశర్మగారు జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ సురశేశర్మగారు తెలంగాణా రచయితలసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఇరువెంటి కృష్ణమూర్తిగారు విచ్చేసియుండిరి. మహబూబునగరం జిల్లా హిందీ ప్రచారసమ్మేళనం స్టేషన్ జడిచర్ల పట్టణమున జూన్ 26, 27 తేదీలందు జరుపుటకు నిర్ణయించబడినది. ఈ సందర్భంగా లలితకళా మహోత్సవము సాహితీ సమ్మేళనము బాలబాలికా సాహితీ సమ్మేళనము జరుపుటకు కార్యక్రమము నిశ్చయించబడినది. హైదరాబాదు ఆంధ్ర ప్రాంతములనుండి మంత్రులు పండితులు కవులు ఆహ్వానింపబడనున్నారు. మహాసభ విశ్రాంతి కొరకు శ్రీ గిరిధరలాల్ ధాగ అధ్యక్షులుగా స్వాగత సమితి నియమించబడినది.

తొడూరిలో ముదిరాజ సంఘ స్థాపన

తొడూరు, జూన్ 10

తేది 5-6-54 రాత్రి 8 గంటలకు సుమారు వందమంది ముదిరాజ కులస్థులు ఒకచోటికి నిర్మాణాత్మకమైన కృషిచేయుటకు సంఘశాఖకు ఎన్నికలు జరిపిరి. ఇక్కడ సుమారు (00) ముదిరాజుల ఇండ్లున్నవని తెలియుచున్నది. అయినను స్వల్ప సంఖ్యలో సమావేశమునకు రావడం ముదిరాజ కులస్థులు వెనుకబడ్డ జాతులలో అతి వెనుకబడ్డ వారని తెలుపు చున్నది. దగ్గరయుండు గుంతకోడూరు యను గ్రామమునుండి ఇరువురు పెద్దలు యీ సమావేశమునకు వచ్చియుండిరి. ఎన్నుకోబడిన వారిపేర్లు:- శ్రీయుత జటమొని పెద్దచన్నయ్యగారు(అధ్యక్షుడు) గొర్ల బుచ్చలు (ఉపాధ్యక్షుడు), వెంకటనారాయణ (కార్యదర్శి), గొర్ల లక్ష్మయ (సహాయకార్యదర్శి). బాపమొని చన్నయ్య (కోశాధ్యక్షుడు), యాదబుచ్చలు సహకోశాధ్యక్షుడు)

విద్యాశాఖ ఉపసంత్రిణి సంగంలక్ష్మీబాయిగారు

జూన్ 16 వ తేదీన పర్భనీలో వ్యవసాయ ఉన్నత పాఠశాలకు పారితోషికం చేయుటకు అక్కడికి వెడతారు. అక్కడ పాఠశాల పరిశీలించినతరువాత జూన్ 18 వ తేదీన హైదరాబాదుకు తిరిగివస్తారు.

ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయుల సాంఘిక సేవ

శ్రీమతి సంగంలక్ష్మీబాయి ప్రశంస

హైదరాబాద్, జూన్ 11

ప్రైమరీస్కూలు ఉపాధ్యాయులు హైదరాబాదు నగరంలో చేసినవి సెలవులలో చేసిన నిర్మాణాత్మక కృషిని విద్యాశాఖాధికారిణి సంగం లక్ష్మీబాయిగారు ప్రశంసించారు.

ప్రైమరీస్కూలు ఉపాధ్యాయులు హైదరాబాదు నగరంలో చేసిన సేవలు సెలవులలో చేసిన నిర్మాణాత్మక కృషిని విద్యాశాఖాధికారిణి శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారు ప్రశంసించారు.

ప్రైమరీస్కూలు ఉపాధ్యాయులు సేవలు సెలవులలో హైదరాబాదు నగరంలో ఉత్సాహపూర్వకంగా చేసిన నిర్మాణాత్మక కృషిని నేనుచాలా అభినందిస్తున్నాను. నా విజ్ఞప్తిపాటించి వెంటనే వారు కృషికి పూనుకున్నందుకు వారంతో కృతజ్ఞతలను.

వారు మండు టెండలో పుస్తకాలు పేనాలకుబదులుగా గడ్డపారలు, పారలు చేతులలోపట్టుకొని పనిచేయడము హర్షింపదగిన విషయం.

ఉపాధ్యాయులు మనజాతి నిర్మాతలు. వారే సంఘాన్ని నిర్మించేవారు.

నానినతికి సంపూర్ణసహకారమిచ్చిన స్కూళ్ళ ఇనస్పెక్టర్ శ్రీ గణేశ్ చంద్రకు నా అభినందనలు తెలుపుతున్నాను. నిర్మాణాత్మక కృషిలో ఈ ప్రైమరీ స్కూల్‌టీచర్లను ఆదర్శంగా ఉంచుకొని యితర ఉపాధ్యాయులు కూడా కృషిచేస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీనగర్‌లో చేతిపరిశ్రమల ప్రదర్శన

హయిద్రాబాదు, జూన్ 11

అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు వారు, జూన్ 20, 21 తేదీలలో, గృహపరిశ్రమలపై బిమునురియుఒకమార్కెటింగ్ క్లినిక్‌ను శ్రీనగర్ లోనడుపుతారు. ఈమార్కెటింగు కమిటీ భారతదేశములో విదేశాలసహాయముతో తయారగుచున్న సరకులనుగురించి వివరించేందుకై ప్రత్యేకంగా యేర్పాటుచేయబడుతుంది. ఈక్లినిక్, కొంతమంది చేతివిసరకుల వ్యాపారంలో ఆరితేరిన వారి సహాయముతోనూ, చిన్న పరిశ్రమల కాన్సల్టెన్సువారి సహాయముతోనూ నడుపబడుతుంది.

హయిద్రాబాదు ప్రభుత్వంతరఫున శ్రీ కె. ఐ. విద్యాసాగర్ (కామర్సు అండ్ ఇండస్ట్రీస్ శాఖ)గారు ఎన్నికయినవారిలో పాల్గొంటారు.

ప్రథమపర్యాయంగా ఈ మార్కెటింగు క్లినిక్ ఏర్పరుపబడుతున్నది. ఈక్లినిక్ ద్వారా వ్యాపార యథాస్థితులు, సరళ పెచ్చుతగ్గులు, సరకుల నాణ్యాలు మొదలగునవి గ్రహించవీలు పడుటచే విదేశీసరకులకు మార్గమేర్పరుపబడునని ఆశించబడుతున్నది.

ఆటలపోటీలు మానవుని ప్రవర్తన

వికారాబాదు క్లబ్బులో డా॥ యం. చెన్నారెడ్డిగారి అభిభాషణ

హయిద్రాబాద్, జూన్ 11

ఆటలపోటీలు మానవుని నడకను పర్యవసరి గుణగణములను పెంపొందిస్తాయి. ఇతరుల కష్టములను కూడా మానుషజాతిలో తెలుసుకొనుటకు సాయపడుతుంది. సమర నడవడికి బాగుగా నుండుటకును, జాతిపురోగమించుటకును ఆటలపోటీలుఅత్యావసరం. భారతదేశం అన్నిరంగాలలో పురోగమించాలంటే అధికార అనధికార సభ్యుల మధ్య సన్నిహిత సంబంధం ఉండాలి. ఆటలపోటీలు ఈ ఇరువర్గాలవారి దగ్గరికి తెస్తాయి. మనజాతీయ, సాంఘిక జీవితరంగంలో ఈఆటస్థలంలో పరస్పరం సహాయపడుతూ ఉండగలరు. గత వారంరోజులముంచి నేను మీతో టెన్నిస్ ఆడుతున్నాను. అధికారులు అనధికారులు ఎక్కువగాపోటీలో పాల్గొనాలని నేను తలచుచున్నాను అంటూ సరళరాష్ట్రాల శాఖామంత్రి డా॥ యం. చెన్నారెడ్డి వికారాబాదులోని క్లబ్బులో 1954 మే 30 వ తేదీన ఉద్ఘాటించారు. ఈసందర్భంలో ఆక్లబ్బుకు అనేక మంది అధికారులు అనధికారులు వచ్చారు.

ఆటలలో పాల్గొనడంవల్ల శరీరం ఆరోగ్యంగా ఉండగలదు. జీవితంలో విజయం సాధించే రహస్యం ఆటలవల్ల తెలుసుకోవచ్చు. వికారాబాదుక్లబ్బు ఇటీవలనే స్థాపించబడినప్పటికీ అది చాలాఅభివృద్ధి చెందినదని తెలుసుకొనుటకు హర్షిస్తున్నానని మంత్రిగారన్నారు. ఈక్లబ్బుయొక్క టెన్నిస్ సెక్షన్ చాలా అభివృద్ధిచెందినది దీనిని ప్రోత్సహించుటకు మంత్రిగారు ఆక్లబ్బుకు ఒకరోలింగ్ షీల్డుబహూకరించినారు.

వచ్చే టెన్నిస్ పోర్నమెంటు కొరకు తఖీల్డు బహూకరించినందుకు వికారాబాదు క్లబ్బుతరఫున మంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపబడినవి.

అధికాహారోత్పత్తి

హయిద్రాబాద్, జూన్ 11

1954 నం. మే రెండవ పక్షంలో పగళ్ళు ఉష్ణంగాను, రాత్రిళ్ళు ఉపశమనంగానూ ఉండినవి. అప్పుడప్పుడు సుడిగాడ్పులు కూడా వీస్తూఉండినవి. వ్యవసాయులు తమ తమ పొలాలను దున్నుపాతంచేసుకోవడంలోనిమగ్నులైనారు.

ఈపక్షంరోజుల్లో పర్భనీ, రాయచూరు, నీదరు జిల్లాలలో వ్యవసాయశాఖ డైరక్టర్లతో రెండువేల ఆరువందల రెండుబది ఎకరాలభూమిదున్నబడినది.

ఆరువేల మూడువందల అరవైఆరు మణుగుల ఉన్నతరకపు వరిత్తనాలు ఉత్పత్తిచేయబడి 229 మణుగులు పంచిపెట్టబడినవి.

2020 మణుగుల మంచిజొన్నవిత్తనాలు, 62వ మణుగుల గోధుమ విత్తనాలు పంపిణీకొరకు ఉత్పత్తిచేయబడినవి.

ఈపదహారు రోజులలోవ్యవసాయదారులకు సుమారు 55 మణుగులవరకు పప్పిఎరువువిత్తనాలుపంచిపెట్టబడినవి. 193 టన్నుల అమోనియం సల్ఫేటు మాత్రమేకాక అదనంగా 51 టన్నుల ప్యాకీ ఫర్టిలైజర్ మిక్స్చర్ నాలుగు టన్నుల సూపర్‌సల్ఫేటు పంచిపెట్టడమైనది.

పంట సంరక్షణ కార్యక్రమంక్రింద జొన్నకు కాటుకతెగులుతగులకుండా కాపాడడానికి 3,744 ఎకరాలకు సరిపోగల 117 పౌండ్ల గంధకం పంపిణీ చేయబడింది.

హిసారు తెగులు తగిలిన ఎకరాల వరిపంట దానంచేయబడింది.

ఈ నగరానికి వాపసువస్తూ వ్యవసాయశిక్షణ తరగతులు జరుగుతూ ఉన్న మల్లాపురం గ్రామాన్నికూడా సూచించారు.

ఎస్. ఎస్. జలదుర్గ

మద్రాసు, జూన్ 11

ఎస్. ఎస్. జలదుర్గనౌక జూన్ 14-1954 తేదీని మద్రాసునుంచి బర్మాకు బయలుదేరుతున్నది. జూన్ 12వ తేదీ ఉదయం పది గంటల వరకు మద్రాసు నగరంలోని జనరల్ పోస్టుఆఫీసులలోను ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలవరకు జనరల్ పోస్టు ఆఫీసులోనూ పోస్టుచేయబడిన తపాలు అంతా నౌకలో పంపించ బడగలదు.

జాతీయవిస్తరణ ప్రణాళిక గ్రామాలు

శ్రీదేశముఖ్ సంప్రదింపు

హయిద్రాబాదు, జూన్ 11

కేంద్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ సంప్రదింపు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ 1951 జూన్ 4వ తేదీనాడు పటాంచెరువు సమీపసీమ, జహీరాబాదు మొదలగు మండలాలు, మెదజిల్లాకు చెందిన నేషనల్ కన్‌స్ట్రక్షన్ సర్వీసు గ్రామాలను సందర్శించినారు. వారితోపాటు హయిద్రాబాదు వ్యవసాయ ప్లానింగు శాఖామంత్రిగా డా॥ఎం. చెన్నారెడ్డి, కేవలస్థెంటుకమీషనర్ శ్రీజహీరుఅహమద్ గారలుకూడఉన్నారు. లోకసభ సభ్యులీరువురు శ్రీమతి శ్యాంద హెడా, డా. యస్. పి. ఇన్నెజర్ గారలు కూడా వారితోపాటు ఉన్నారు.

ఉదయం 7 గంటలకు హయిద్రాబాదునుండి బయలుదేరిన ఆర్థికమంత్రి శ్రీమతి దుర్గాబాయి గారలు సుమారు 200 మైళ్ళు ప్రయాణించి మధ్యాహ్నం వరకు హయిద్రాబాదుకు తిరిగివచ్చినారు.

మొట్టమొదట వెళ్ళిన గ్రామము పటంచెరువు బ్లాకులోని రామచంద్రాపురము, గ్రామస్థులు స్వయంగానిర్మాణంచేసుకొన్న భవనంలోఉన్న స్థానిక రైతుల క్లబ్బులోకివెళ్ళి చూచినారు. గ్రామాభివృద్ధిసమితి వచ్చిన వారందరికీ స్వాగతమొసగినారు. గ్రామంలో పశుశాలలు భవనంకూడా ఉన్నది. గ్రామీణులసహాయముతో ఈ స్కూలు భవనం నిర్మించబడినది. స్కూలు ఆవరణలో పిల్లలు ఆడుకొనుటకుగాను చక్కని ఆటమైదానంకూడా ఉన్నది.

శ్రీమతి దుర్గాబాయి గ్రామీణులతోచేరి మాట్లాడుతూ గ్రామానికి కొత్తదనాన్ని చేకూర్చిందనీ ఎక్కడ చూచినా గ్రామం సుందరంగాకనిపించేటట్లు చేయండనీ ప్రబోధించింది.

ఇటుకతో, మట్టితోకట్టబడిన రెండుగదుల నమూనా ఇల్లునుకూడా వారు చూచినారు. ఈ నమూనాఇల్లు 600 రూపాయలఖర్చుతోమాత్రమే కట్టబడినది. ఇటువంటిఇండ్లు కొద్దిపాటి ప్రభుత్వసహాయంతో హరిజనులు కటుకోవడానికి ఉద్దేశింపబడినవి. కేంద్రఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ శ్రీమతి దుర్గాబాయిగార్లు గ్రామానికి వచ్చిన సభానందర్భంలో గ్రామాభివృద్ధి సమితిఅధ్యక్షుడు శ్రీబురాగి రామిరెడ్డి గ్రామజీవనానికి ఒకవరంగాతోనహాకొంతభారం హెచ్చించిఅంతా గట్టుబడపేయుంచగలనని వాగ్దానం చేశారు.

తమపిల్లలకు చదువు చెప్పించాలని గ్రామీణులు కుతూహలపడుతున్నందుకు శ్రీమతిదుర్గాబాయి వారిని అభినందించింది. శ్రీదేశముఖ్‌గారు తెలుగులోఉపన్యసిస్తూ ప్రజలలోఉన్నఉత్సాహం తనకు సంతోషాన్ని కలుగజేసిందని అన్నారు.

ఆ తర్వాత వారు సందర్శించిన గ్రామం నందికంది, నందికందిగ్రామం సదాశివపేటబ్లాకులోనిది. ఆ గ్రామంలో శ్రీ బుచ్చిరెడ్డి, సిచ్చిరెడ్డిగారు ఇచ్చిన విరాళాలతో కట్టబడుతున్న గ్రంథాలయభవనం ఇంకానిర్మాణ దశలో ఉన్నది. గ్రామీణులు ఒక కమ్యూనిటీ హాలునుకూడా నిర్మించుకొని ఆరులో ఒకరోడియోసెట్టు పెట్టుకొన్నారు. ఆ ప్రాంతపు స్త్రీకార్యకర్తలను కొందరిని కలుసుకొన్నది.

జహీరాబాదు బ్లాకులోని దళిలను చోట యాయిన్ ఆర్థికమంత్రి ఒక రోడ్డును ప్రారంభించినారు. శ్రీమతి దుర్గాబాయిగారు గ్రామీణులదే తవ్వబడినఒక బావినిప్రారంభించినారునిర్మాణదశలోఉన్న హరిజనవాడను, ఒక ప్రాథమికపాఠశాలను దేశముఖ్‌దంపతులు సందర్శించినారు. మరుస్థికివెళ్ళేదారిని ఒకప్రాథమిక పాఠశాలను కూడా శ్రీదేశముఖ్‌గారు ప్రారంభించినారు.

ఎస్. ఎస్. జలదుర్గ

మద్రాసు, జూన్ 11

ఎస్. ఎస్. జలదుర్గ నౌక జూన్ 12వ తేదీ ఉదయం పది గంటల వరకు మద్రాసు నగరంలోని జనరల్ పోస్టుఆఫీసులలోను ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలవరకు జనరల్ పోస్టు ఆఫీసులోను పోస్టుచేయబడిన తపాలు అంతా నౌకలో పంపించ బడగలదు.

"స్వార్థం అంతరించాలి"

శ్రీ అరిగె రామస్వామిగారి ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 11

"మేఘాల నుంచి జారి నీటి బిందువులు భూమిపై పడకముందు ఎంత నిర్మలంగా ఉంటాయో స్వాతంత్ర్యత్రాప్తి పూర్వం మన దేశభక్తి కూడా అంత నిష్కళంకము, నిర్మలము అయినది. అయితే స్వాతంత్ర్యసముపార్జనానంతరమే అది వర్షబిందువులు భూమిపై పడగానే మట్టి జిడ్డులతో కలిసి కలిపోయినట్లుగా ఇది కలుషితమైపోయినది. అయితే పవిత్రమైన సెలయేరులను, నదులుగాను స్వచ్ఛమైన తుళ్ళిమైన నీటితో ప్రవహిస్తూ ఉంటుంది. అట్లే స్వార్థం, దురాశ మొదలగు కళంకములతో అపవిత్రమైన మన దేశభక్తి కూడా. అవి సహజంగా మేట వేసుకొనిపోవడంతో నిర్మలమై ప్రకాశమానమౌతుంది. కనుక విశాలం, శాంతస్వభావము, స్వార్థరాహిత్యంతో ప్రవర్తించినట్లయితే మన దేశభక్తి మనలో జ్వలంగా దీప్తిచెందుతుంది" అంటూ 1954 జూన్ 2వ తేదీన శివాలలో భారత సేవకసమాజ్ తరఫున జరిగిన శ్రమదాన యజ్ఞంలో విరాట సభకు అధ్యక్షతవహిస్తూ సరఫరాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అరిగె రామస్వామి ప్రసంగించారు.

ఈ సభకు దాదాపు 5 వేల మంది ప్రజలు వచ్చారు. సభలో డా॥జి.ఎస్. మేల్కోటే, శ్రీ సంత్ పంజ్లేగాంకర్ మహారాజ్‌గారలుకూడా ప్రసంగించారు. ఈ సందర్భంలో పొలము నున్నటుముకూడా జరుపబడింది. అందులో మంత్రులిద్దరూ పాల్గొన్నారు.

డిప్యూటీ మంత్రి ఇంకా ఇలా అన్నారు:-

"దేశభక్తిభావాన్ని పునరుజ్జీవింపజేయుటకు శ్రమదానమే ఉత్తమ సాధనము. సంత్ పంజ్లేగాంకర్ మహారాజ్ గారు మీకు స్వార్థరహితమైన శ్రమదానోపయోగాన్ని సూచించారు. దానిని మీరు అనుసరించాలి. అదిమీకే శ్రేయస్కరం. నేను పైన చెప్పిన ఉపమానం కాంగ్రెసు సంస్థకు కూడా వర్తిస్తుంది. భూదానం, శ్రమదానం, సంపత్తిదానం మొదలగు సత్కార్యాలలో పాల్గొనడంద్వారా కాంగ్రెసు సంస్థకూడా పునఃపరిశుద్ధమవుతున్నది. కనుక శ్రమదాన యజ్ఞములు మనలను పవిత్రముజేసే సాధనములుగా మనం భావించాలి"

వైద్యులకు స్వల్ప కాలిక శిక్షణ

వైద్యసదుపాయాల కల్పన ప్రణాళిక

ఢిల్లీ, జూన్ 11

ఇండియా ప్రభుత్వ వైద్యసదుపాయాల కల్పన ప్రణాళికక్రింద నియమించబడిన వైద్యులకు స్వల్ప కాలిక శిక్షణ తరగతులు వరుసగా నిర్వహించబడతాయి. ఆతరగతులను కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయంవారు ఏర్పాటుచేస్తున్నారు. మొదటిబట్టుకు జూన్ 10 నుంచి జూన్ 30 వరకూ శిక్షణ తరగతులు ఏర్పాటుచేయబడ్డాయి.

రోగనిదానంలోను, చికిత్సలోను ఆధునిక పద్ధతులను వైద్యులకు తెలియజేయడమే ఈ శిక్షణ తరగతులను ఏర్పాటుచేయడంలోని ప్రధాన ఉద్దేశం. ఈశిక్షణ కార్యక్రమంలో వైద్యవృత్తిలోఉన్న సీనియరు సభ్యులే పాల్గొంటారు.

ఇదిగాక వైద్యుల సమావేశాలు తరచుగా ఏర్పాటు చేయబడుతూఉంటాయి. వైద్యవిషయాలకు సంబంధించిన ఆతిక్లిష్ట సమస్యలు, ఆ సమావేశాలలో చర్చించబడతాయి. కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరుజనరల్ కార్యాలయంలో ఉత్తమశ్రేణికిచెందిన వైద్య గ్రంథాలయం వున్నది. ఈప్రణాళిక క్రింద నియమించబడిన వైద్య ఉద్యోగులు ఆ గ్రంథాలయాన్ని పూర్తిగా దీని యాధారంగా చూచుకోవచ్చును.

బర్మా బియ్యము

మద్రాస్, జూన్ 11

992 టన్నుల బర్మా బియ్యంతో ఎస్. ఎస్. జలదుర్గ నౌక ఇరవై మద్రాస్ పోర్టుకు చేరుతుంది. ఈ మొత్తం అంతా ఆవడిలో సెంట్రల్ స్టోరేజి డిపోలో నిలువ చేయబడుతుంది.

హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రకటన

నం. (3) సం. తి. 4-6-1954.

ఉస్మానియా మెడికల్ కాలేజి హైదరాబాదు- (ద) అనాటమీ సెక్షన్ పోస్టును దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ప్రకటన రాజోద్యోగార్థికరక, గ్రహింపవలెను. ఈ పనికి గరిష్ఠ వేతనము నిర్ణయించబడినది. ఎన్నుకొనబడిన అభ్యర్థి 1 సంవత్సరము పరిశీలనగా పనిచేసి అతని తీరు భావ్యమైనతర్వాత మెడికల్ కాలేజి అడిగమెంట్ హైదరాబాద్-(ద)లో పనిచేయవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థి ఆర్డరుపొందిన తర్వాతనెలలోపున కొలువులో ప్రవేశించనియెడల ఆయభ్యర్థి తనప్రవేశార్హతను కోలుపోవును. వ్యాధి మొదలగు ప్రత్యేకసందర్భములను బట్టి ప్రవేశమునకు గడువు పొడిగించబడును. అదియైనను సాధారణముగా సలుపబడుచును. ప్రొబేషనరుగా పనిచేసిపుడును, ప్రవర్తనగాని, విధిర్వహణగాని సంతృప్తికరముగా లేనియెడల ఒక నెల నోటీసుతో అతని నియామకము రద్దుచేయబడును. భారతజాతీయులు, హైదరాబాదు గవర్నమెంటుచేత తొలగింపబడినవారు మరియు గవర్నమెంటు ఉద్యోగులు అర్హులు.

యోగ్యతలు:— (ఎ) వైద్యప్రవేశపరీక్షలో పోస్టుగ్రేడ్యుయేట్ డిగ్రీగల వైద్యపట్టభద్రుడుగాని, ఆ ప్రవేశపరీక్షకు సమానమైన అర్హతలుగల వారుగాని, లేక ఆలిండియా మెడికల్ కౌన్సిల్ చే గుర్తింపబడి, హైదరాబాదు స్టేట్ మెడికల్ కౌన్సిల్‌చే రిజిస్టర్ కాదగిన విశ్వవిద్యాలయమునుంచి గాని సంస్థనుంచిగాని అనాటమీలో రిసెర్చి డిగ్రీగాని డిప్లొమాగాని కల పట్టభద్రుడుగాని (బి) అనాటమీలో కనీసము 5 సంవత్సరముల బోధనానుభవము.

విధులు:— అనాటమీ డిపార్టుమెంటు తనఖీ, లెక్చర్లు, డిమాన్‌స్ట్రేషన్స్ మరియు శాఖకు సంబంధించిన విధులు.

వేతనము:- ఐ. జి. రు. 600-1100 తగిన అభ్యర్థిదొరకినయెడల ఎక్కువవేతనము ఐ. జి. రు. 800/- లతో మొదలిడవచ్చును.

వయస్సు:- 1954 సం॥ జూన్ 26 వ తేదీకి 30 సంవత్సరములకు తక్కువలేకుండాను 40 సంవత్సరములకు ఎక్కువగాకుండాను ఉండవలెను.

నోటు:- (1) ప్రభుత్వోద్యోగులు వయస్సు విషయములో అదివరకే చేసిన ప్రభుత్వసేవలో 3 సంవత్సరాలవరకు రియాయితి ఉంటుంది. (2) 6-4-1951 తేదీనాటికి జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు సర్క్యులర్ నెం. 2935/GAD- S/F. 58- CIR/50 ప్రకారం హైదరాబాదు గవర్నమెంటు సర్వీసునుండి తగ్గించినవారికి వయస్సు నిబంధనసడలింపబడును. (3) నిమ్నజాతులు, నిమ్నతరగతులకు చెందిన అభ్యర్థులయొక్క వయస్సు నిబంధన గవర్నమెంటు స్టాండింగ్ ఆర్డర్లప్రకారము సడలింపబడును.

సూచనలుగల నిర్ణీతదరఖాస్తుఫారములు యీ కార్యాలయము నందు ఉ॥ 10 గం॥ నుండి 3 గం॥ వరకు ఆఫీసు పనిచేయువేళలయందు 1 రూ. నగదుగా కట్టినగాని లేక 1 రు. విలువగల క్రాసుడ్ పోస్టల్ ఆర్డరు హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్ కాసిడ్ హైదరాబాదు. స్టేటుబ్యాంకు అని పంపినగాని పొందవచ్చును. (చెక్కులు డ్రాఫ్టులు. స్టాంపులు, మణియార్డర్లు) అంగీకరింపబడవు.

నియమితఫారములపై దరఖాస్తులు రు. 5/- విలువగల క్రాసుడ్ పోస్టల్ ఆర్డరుతో (నిమ్నజాతులు, నిమ్నతరగతుల అభ్యర్థులకు రు. 1-4-0 మాత్రమే) 1954 సం॥ 26 జూన్ తారీఖునకుముందు యీక్రిందివారికి చేరవలెను. ప్రభుత్వోద్యోగులు సరియైనమార్గముద్వారా దరఖాస్తులు పంపవలయును. యిట్టిదరఖాస్తులు ఆలస్యమై కమీషనుకు ఆలస్యముగా చేరవచ్చును. నిర్ణీతకాలము తర్వాత వచ్చిన దరఖాస్తులను కమీషన్ అంగీకరింపదు అందువల్ల ప్రభుత్వోద్యోగులు వారి స్వలాభముకొరకు నియమితఫారములపై రెండు దరఖాస్తులు పంపవలయును. ఒకటి కావలసిన డాక్యుమెంట్లతో సరియైన మార్గముద్వారాయని నిర్ణయించేస్తూ వేరుగా కమీషన్‌కుపంపగలరు. ముందుగా పంపిన దరఖాస్తులు నిర్ణీతకాలము అనగా 26-6-54 తేదీలోపల చేరినయెడల కమీషను సరియైనమార్గముద్వారా పంపిన దరఖాస్తుకొరకు మరియొక 14 రోజులు ఆగనురు. ముందుగా పంపిన దరఖాస్తులు నిర్ణీతకాలములోపల చేరకయెడల, 14 రోజులు రియాయితి యివ్వబడదు.

అభ్యర్థులు ఏ పదవులకు తగినవారో పబ్లిక్‌సర్వీస్ కమీషన్ సలహా యివ్వజాలదు. కనుక అభ్యర్థులేవారు ఏ పదవులకు తగినవారో, ఏపదవులకు దరఖాస్తుపెట్టుకొనవలెనో వారే యోజించుకొనవలెను.

మిగతా వివరములకు ఈ క్రిందివారితో సంప్రదించవలెను.

కార్యదర్శి
పబ్లిక్ సర్వీస్ కమీషన్
ఉమేర్‌మంజిల్, పాయిగాల్ ప్రక్కన,
సోమాజిగూడ, హైదరాబాదు- (ద.)

హుయిదరాబాదు ప్రభుత్వము పబ్లిక్‌వర్క్స్ కార్యాలయం

పి. డబ్లు. డి. శాఖలోఉన్న సివిల్ సబార్డినేట్ సర్వీస్ ఉద్యోగాలకొరకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

యోగ్యతలు:- దరఖాస్తుఫారములో ఉన్నప్రకారము.

గ్రేడు:- నెలకు రూ. 105-4-165 లు ఇంకా తగిన అలవెన్సులు.

వయస్సు:- 1-8-1954 నాటికి 30 సంవత్సరాలకు తక్కువఅయి ఉండవలెను.

బెల్లంపిస్టాకు ఎదురుగాఉన్న 158 హెడ్ క్వార్టర్స్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయంలో లభించే నిర్ణీత దరఖాస్తుఫారములను పూరించి దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తుఫారాలు కలాయ 8 అణాల కొకటిచొప్పున కొరుకగలవు. 30 జూన్ సాయంత్రం 4 గంటలకు లోపుగా దరఖాస్తులు ఈ క్రింది అధికారికి చేరవలెను. ఆ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరింపబడవు.

(సం.) బాలాల్ ప్రసాద్,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్సు సర్కిల్
హైదరాబాద్ దక్కన్.

నేటి రాత్రి సంయుక్త 4 వ వారం నేటి రాత్రి
అందమైన గేవాకలర్‌లో.
పి. యన్. ఫిలిమ్స్ వారి
'ది ప్రిజనర్ ఆఫ్ గోల్కొండ'
తారలు:— బినారాయ్, ప్రేమ్‌నాథ్, హీరాలాల్, రాజేంద్రనాథ్, ఓంప్రకాశ్.
ప్రభాత్ మినర్వా
హైదరాబాదు. సికింద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గంటలకు.
ఆల్ ఇండియా ఫిలిమ్స్ కార్పొరేషన్ రిలీజ్.

క్రిక్కిరిసిన ప్రజావాహినులతో 2 వ వారం
రాయల్ కృష్ణ హైదరాబాదు (హిందీ) 3-30, 6-30, 9-30 గం॥
మనోహర (తెలుగు)
ప్యారడైస్ సికింద్రాబాదు (తెలుగు) 2-30, 6-15, 9-45 గం॥
పూర్ణా రిలీజ్.

ఇప్పుడే వచ్చినవి
పెళ్లిళ్లకు ప్రత్యేక స్టాకు
* స్టీడీ * జాబర్‌ప్రూఫ్ * సిల్కుఫినిషింగ్
ఆర్. పెంటోజి.
బట్టల దుకాణం
పత్తిగడ్డ ఫోన్ నెం. 4769. హైదరాబాదు.
మీ పిల్లబడికి సరిపోయిన గుడ్డలు దొరుకుస్థలం.

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్లూరు రేట్లు)
హైద్రాబాద్ 11-6-1954

120 కేజీల సల్లాఒక్కంటికి

వస్త్రు	110-0-0 148-0-0
పెసళ్ళు	23-0-0 26-0-0
పొడ్డు బియ్యం	40--0 43-0-0
నెంబర్లు	45-0-0 48-0-0
సాంబర్లు	54-9-0 57-0-0
నూకలు	28-0-0 35-0-0
గోధుమలు	53-0-0 55-0-0
కందులు పెద్దవి	24-0-0 26-8-0
కందులు చిన్నవి	22-12-0
మినుములు	32-0-0 35-0-0
లంకలు	24-8-0 24-12-0
నెనగలు	32-0-0 33-3-0
ఉలువలు	22-0-0 21-12-0
బెల్లం	48-0-0 53-0-0
తెల్లజొన్నలు	30-0-0 34-0-0
మిరపకాయలు	260-0-0 310-0-0
ఉల్లిగడ్డ	12-0-0 13-8-0
చింతపండు	117-0-0 135-0-0
కుసుములు	28--0 31-0-0
ఇలాతిపలుకుచున్నది	47-0-0

(సంచి 1 కి)

తుమదాలు	38-1-0
పెద్ద కందిపప్పు	35-0-0 36 0-0
చిన్న కందిపప్పు	30-0-0 32-0-0
సెనగపప్పు	42-0-0
పెసరపప్పు	37-0-0 380-0-
మినుపపప్పు	55-0-0 56-0-0
వంకపిండి	35-0-0 35-8-0

16 కేజీల మణుము

పనియాలు	7-8-0 8-8-0
ఆవాలు సన్నవి	9-8-012-0
మెంతులు	8-8-0
జీలకర్ర	4-8-0 4-12-0

40 కేజీల మణుము

నెయ్యి	120-0-0 130-0-

ఈ ప్రకారము ఈరోజు అయిన పరులువ్రాయించినాము. గిట్టినవర్కులు నెంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

బొంబాయి మార్కెటు

బొంబాయి జూన్ 11

ఉల్లిగడ్డలు గంటకు 18	84-5-0
పండి గంటకు 100	153-11-0

మరణం

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జూన్-11

ప్రారంభం	34.15
ముగింపు	34.08

ప్రకటన

కలూరు రాధమ్మ గారికి పుత్ర సంతానము లేనందున 24-5-50 తేది నన్నుధర్మశాస్త్ర ప్రకారం స్వీకారం తీసుకొని ఆలాగాయితి నాకు విద్యాబుద్ధులు చెప్పించుచున్నది. ప్రస్తుతము సదరు నాతల్లి కొందరి దుర్బోధలకు లోనై నాకు సంక్రమించు తరి, ఖుష్కి మొదలగు ఆస్తిని ఇతరులకు అమ్మదలచుచున్నది. ఇది అన్యాయం కావున ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునదేమనగా నాకు సంక్రమింపనున్న సదరు ఆస్తిని ఎవరును కొనగూడదు కొనిన యెడల నాకగు నష్టమునకు బాధ్యులగుదురని హెచ్చరిస్తున్నాను.

ఇట్లు
కల్లూరి నారసింహారెడ్డి
దత్త కుమారుడు
కల్లూరి రాధమ్మ
సాకిన్ రఘునాథపురం తా॥ భువనగిరి.

సెంట్రల్ రైల్వే
వేలం నోటీసు

సుమారు 15000 ఖాళీ గోనె సంచులు 1954 జూన్ 28 వ తేది ఉ॥ 10-30 గం॥ రైల్వే గ్రేయింగ్ షాప్, విలకలగూడ, సికింద్రాబాదు వద్ద వేలం వేయబడును.

వేలం నిబంధనలు మరియు పూర్తి వివరములు అసిస్టెంట్ కంట్రోలర్, గ్రేయిన్ షాప్స్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు వారివద్దనుండి ఉచితముగా పొందవచ్చును.

ఇండియాలో మలేరియా వ్యాధినివారణ పద్ధతులు

లెఫ్టినెంటు కర్నల్ జస్వంత సింగ్

[డైరెక్టర్, మలేరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా]

మలేరియా వ్యాధి ఒక్క ఇండియాలోనేగాక ఉష్ణమండలంలోని ఇతర ప్రాంతాలలో కూడ ప్రబలంగా వున్నది. అనేక నాగరికజాతులు మలేరియావల్ల నాశనమై పోయినవి.

ఇండియాలో ప్రతి సంవత్సరము 7,50,00,000 మందిప్రజలు మలేరియా వ్యాధికి గురిఅవుతున్నారు. షుమారు 7,50,000 మంది మరణిస్తున్నారు. మలేరియావల్ల ప్రజారోగ్యం క్షీణించడమేగాక జాతియొక్క రాజకీయ, మానసిక పురోభివృద్ధికి తీవ్ర అవరోధముగా పరిణమించింది. అభివృద్ధిప్రణాళికలు, పరిశ్రమలు అభివృద్ధిచెందడానికి వీలులేకుండా చేస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఈ వ్యాధి ఎక్కువగా వున్నది. 1951 జనాభాలెక్కలనుబట్టి ఇండియాలో గ్రామప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు 29,50,00,000 వారిలో 24 90,00,000 వ్యవసాయదార్లు. మలేరియా వచ్చినప్పుడల్లా కనీసం మూడేసి రోజులుచొప్పున అతినీరస పెట్టేస్తుంది. మలేరియా వున్నవారికి సంవత్సరానికొకసారి ఐనా ఆ వ్యాధి వస్తుంది. భారతదేశంలోని 36,00,00,000 మందిలోను షుమారు 7,50,00,000 మందికి మలేరియా వస్తున్నది. వారిలో రైతులు షుమారు 6,00,00,000 మందివుంటారు. అందువల్ల షుమారు 180,0,00,000 పని రోజులు నష్టమౌతున్నాయి. ఈ అంచనాలు చాలా తక్కువని భావించవచ్చును. ఎందువల్లనంటే వ్యక్తికి సంవత్సరానికి ఒక్కసారి వస్తున్నదని అంచనావేయబడింది. సంవత్సరం మధ్యలో వ్యాధి ఎన్ని సార్లుతిరుగబెడుతున్నదో ఈ అంచనాలలోచేర్చబడలేదు. అనేక ప్రాంతాలలోపైరులువేసే కాలంలోను కోతలకాలంలోను మలేరియా ఎక్కువగావస్తున్నందున నష్టంఎంతకలుగుతున్నదో మనము ఊహించవచ్చును. సాలీనా 10,00,00,000 రూపాయలు నష్టమౌతున్నాయి.

మానవశరీరంలో జీవిస్తూ అభివృద్ధి చెందుతున్నవిషక్రిములవల్ల మలేరియా కలుగుతున్నది. మానవునిరక్తంలో ఆ క్రిములు ఎక్కువగావున్నప్పుడు జ్వరం నొప్పులు, వణుకు, చెమటలు, రక్తహీనత మొదలైన లక్షణాలన్నీ వస్తాయి. మలేరియా వ్యాధివున్న ఒక వ్యక్తిని కుట్టినదోమ మంచి మనిషినికుడితే మలేరియా వస్తుంది. మలేరియా వున్న వ్యక్తిని కుట్టిన పదిరోజుల తరువాత ఆ దోమ ఇతరులను కుడితే మలేరియా వస్తుంది. అంటే ఆ వ్యక్తిని కుట్టిన పదిరోజులతర్వాతగాని వ్యాధిని వ్యాపింపచేసేశక్తి దానికి రాదన్నమాట. తరువాత ఆ దోమ కొలదివారాలు దానికి ఆ శక్తి వుంటుంది. మలేరియా ప్రబలంగావుండే రోజులలో ఒకేఒకదోమ కుడితే ఇంటిల్లిపాది మలేరియాతో మంచమెక్కిన సందర్భాలు అనేకమున్నాయి.

దోమలు మామూలుగ మురికినుంటలలోను, చెరువులలోను, నిల్వవున్న నీటిలోను గ్రుడ్లుపెడతాయి. నీటిపై భాగానవుండే నాచు, మొదలైన వాటిమీద అవి గ్రుడ్లను పెడతాయి. గ్రుడ్లు పెట్టిన24 గంటలలోగాపిల్లలుబయటికి వచ్చి నీటిలో ఈదుతూ నాచు మొదలైన వాటిని తింటాయి. ఒక వారము తర్వాత అవి పెద్ద దోమలవుతాయి. మలేరియా వ్యాధివున్న వ్యక్తులు ఎక్కువగావున్న ప్రాంతంలోను, మలేరియా వ్యాధి క్రిములను వ్యాపింపచేసే దోమలు వృద్ధి పొందడానికి తగిన అవకాశంవున్న చోట్ల మలేరియా వుంటుంది. వీటిని గమనిక జాగ్రత్తగా అరికడితే వ్యాధి తగ్గిపోతుంది. అందువల్ల డబ్బు ఎక్కువ గుబారాచేయకుండా, సక్రమమైన పద్ధతులలో నాటిని అరికట్టకలిగితే ఈ వ్యాధిని అదుపులోకి తీసుకరావచ్చును.

మలేరియానుఅదుపులోకి తీసుకరావడానికి ముఖ్యంగా ఈ క్రింది పద్ధతులను అమలు పరచాలి దోమ తెరలు మొదలైనవాటిని ఉపయోగించడంవల్ల దోమలకాటును తప్పించుకోవచ్చును. దోమలు నివసించేప్రాంతాలలో క్రిమిసంహార కౌషధాలను చల్లడం గోతులను, గుంటలను పూడ్చివేస్తే అందులో దోమలు చేరకుండవుంటాయి. చెరువులు, నూతులు, వాగులు, మురుగు కాల్వలు, మురుగు గుంటలలో క్రిమిసంహారకౌషధాలను చల్లడం. నూతులలో విషక్రిములను తినడానికి చేపలను పెంచాలి. క్వినైన్, పాలడ్రిన్, కామోక్విన్, రెసోబిక్ మొదలైన మలేరియా నివారణ ఔషధాలను ఉపయోగించాలి.

గ్రామీణప్రాంతాలలో అతితక్కువఖర్చుతో మలేరియాను అదుపులో పెట్టే పద్ధతి గృహాలన్నింటిలోను డిడిటి, బి.హెచ్.సి, డీల్‌డ్రిన్ మొదలైన ఔషధాలను చల్లడం. ఈ మందులు ఒకసారిచల్లితే నాలుగు నెలలకొన్ని వారాలవరకూవుంటుంది.

ఇండియాలో మలేరియా నివారణ కార్యక్రమం భారీఎత్తున అమలు జరుపబడుతున్నది. అన్ని రాష్ట్రాలు ఈ కార్యక్రమంతో సహకరిస్తున్నాయి. మలేరియా వ్యాధివున్న ప్రాంతాలలోని 2,000,00,000 మంది ప్రజలలోను 1250,00,000 మందికి ఈ కార్యక్రమం క్రింద రక్షణ కలిగించబడుతున్నది. ప్రతి పదిలక్షలమంది ప్రజలకు ఒక యానాటు చొప్పున 85 యానాట్లు ఈ కార్యక్రమాన్ని అమలు పరచడానికి ఇప్పటికి ఏర్పాటు చేయబడ్డాయి.

మొదటి మూడు సంవత్సరాలకు ఈ కార్యక్రమం క్రింద 15, 50, 00, 000 రూపాయలువ్యయమౌతాయనిఅంచనా వేయబడింది. ఇందులో 2,25,00,000 రూపాయలను అమెరికా విదేశసహాయ శాఖవారు ఇస్తున్నారు. ఇండియా ప్రభుత్వం 25,00,000 రూపాయలు ప్రపంచశిశు సంక్షేమ నిధి 15,00,000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వాలు 5,25,00,000 రూపాయలు భరిస్తున్నాయి. విదేశ సహాయంతోడ్వాటుతో ఇండియా ప్రభుత్వం 18,000 టన్నుల క్రిమిసంహారకౌషధాలు 125 విద్యుచ్ఛక్తితో)మందుచల్లేసాధనాలు 3750 మామూలు సాధనాలు, 7500 స్ప్రిరట్ పంపులు, 75 నూతన్ధర్మినియంత్రాలు, 497 మోటారుట్రక్కులు 128 జీపులు, 17 పెద్ద మోటార్లు ఇస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వాలు చిన్నచిన్న ఖర్చులను భరిస్తున్నాయి.

కేంద్రఆరోగ్యసంఘం సిఫారసుపై ఇండియా ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపుగా అమెరికా నుంచివచ్చే సప్లయిలపై విధించబడే దిగుమతి సుంకాలకు సమానమైన మొత్తాలు రాష్ట్రప్రభుత్వాలకు గ్రాంటులుగా ఇవ్వడానికి అంగీకరించింది. ఈ చర్య మలేరియా నివారణ కార్యక్రమాలనుఅమలు జరపడానికి రాష్ట్రప్రభుత్వాలకు విపరీతమైన ప్రోత్సాహాన్ని కలిగించాయి.

మలేరియా నివారణ కార్యక్రమాన్ని సాగిస్తున్న ప్రతి యానిట్టుకు మొదటి సంవత్సరానికి 5,22,000 రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా వేయబడింది. ప్రతిదళానికి ఒక మెడికల్ ఆఫీసరు, నల్లురు సీనియరు మలేరియా ఇన్సుపెక్టర్లు, నల్గురు జిన స్పెక్టర్లు, మరికొంత మంది సిబ్బంది వుంటుంది.

1953-54 సంవత్సరానికి మొత్తము 90 దళాలు కేటాయించబడ్డాయి పశ్చిమ బెంగాలుకు 16, బొంబాయి. 15, మధ్య ప్రదేశ్‌కు 8, బీహారుకు ల ఉత్తరప్రదేశ్, మైసూర్,7, అస్సాంకు ఐదేసి, పంజాబ్, హైద్రాబాద్‌లకు నాల్గేసి, ఒరిస్సా, మధ్యభారత్, పెప్సూ, ఢిల్లీ, వింధ్యప్రదేశ్, ఆంధ్ర మద్రాస్‌లకు రెండేసి, సౌరాష్ట్ర,తిరువాన్కూర్-కొచ్చిన్, జమ్ము-కాశ్మీర్‌లకు ఒక్కొక్కటి కేటాయించబడ్డాయి. మిగతా 8 పార్టు సి రాష్ట్రాలకు చిన్న దళాలు కేటాయించబడ్డాయి

1953 54వ సంవత్సరంలో 90 దళాలకు డిడిటి, రవాణా యంత్ర పరికరాలు ఇదివరకే పంపబడ్డాయి.

1947వ సంవత్సరంలో మలేరియా నివారణ చర్యవల్ల 250,00.000 మంది ప్రజలకు ప్రయోజనం కలిగినది. ఆ సంవత్సరానికి 1,50,00,000 రూపాలు ఖర్చు చేయబడ్డాయి. ఈ నాడు ఒక సంవత్సరంతర్వాతషుమారు 7,50,0000 మందిప్రజలకు వాటివల్ల ప్రయోజనము కలుగుతున్నది.

మలేరియా వ్యాధి వ్యాప్తితోవివిధదశలు

మలేరియా క్రిములను చేరవేసే దోమలు శీతాకాలానగాని, వేసవి కాలాన్నిగాన్నితట్టుకొని గ్రుడ్లుపెడ్తాయి

మొదటివారం చివర-: గ్రుడ్లలోనుంచి పిల్లలు బయటికివస్తాయి. మలేరియా క్రిములను చేరవేసేవి అందులో ఉండి నాటితోకొన్నింటికి మలేరియా సోకుతుంది.

మూడవవారం:- అచిరంగా మలేరియా సోకిన దోమలు మలేరియాను ఇతరులకు వ్యాపింపజేసేశక్తి పొందుతాయి. ఈ దోమలు కుట్టడంవలన కొందరివ్యక్తుల రక్తంలోకి మలేరియా క్రిములు ప్రవేశిస్తాయి.

ఐదవవారం చివర:- మొట్టమొదటి సారిగా అట్టివారికి మలేరియాజ్వరం వస్తుంది. కొన్ని (సందర్భాలలోనే).

ఆరవవారం చివర:- మలేరియా క్రిములు క్రొత్తగా ప్రవేశించాక తరువాత అట్టివారిని కుట్టిన దోమలకు మలేరియా క్రిములు వ్యాపిస్తాయి.

ఎనిమిదవవారం చివర:- ఈ దోమలకు మలేరియాను వ్యాపింపజేసే శక్తివస్తుంది. అందువలన అనేకమందికి ఈ వ్యాధివ్యాపిస్తుంది.

పదవ వారం చివర:- మలేరియా క్రిములు ఆ విధంగా వ్యాపించిన తరువాత యొక్కువ మందికి మలేరియా జ్వరం వస్తుంది. ఆ తరుణంలోనే మలేరియా జాడ్యంగా పరిణమించినట్లు తెలుసుకోడానికి వీలవుతుంది.

అక్కడనుంచి మలేరియా వ్యాధి వ్యాపించడమనేది మలేరియా రోగుల సంఖ్యనుబట్టి ఆ వ్యాధివ్యాపించడానికి దోహదమిచ్చే పరిస్థితులమీద ఆధారపడివుంటుంది.

మలేరియా దోమలయొక్క స్థావరాలకు చేరువలో పైనికదళాలుగాని, కార్మికదళాలుగాని మకాంచేస్తేవారికి మలేరియా ఏవిధంగా సోకేది పైన పేర్కొనబడిన ఘట్టాలలో వివరించబడింది. పైన పేర్కొనబడిన ఘట్టాల్లో 6వ ఘట్టం ప్రారంభం కాకముందే ఆ సైనికదళంగాని, కార్మికదళంగాని అక్కడనుంచి మకాం ఎత్తివేస్తే మలేరియా అక్కడ అంటువ్యాధిగావరి పరిణమించే అవకాశంకనిపించదు. వాని లో అదివరకే మలేరియాక్రిములుంటే తప్ప అది అంటువ్యాధిగా పరిణమించదు. అలాకాక మలేరియాఉన్న ప్రాంతంలో అట్టిదళాలుమకాంచేస్తే 10 లేక 14 రోజులు గడిచిన తర్వాత ఒక్కరాత్రిఅయినా మలేరియాఅంటువ్యాధిగా పరిణమిస్తుంది.

పర్భనీ వ్యవసాయ ఉన్నత పాఠశాల

హయిద్రాబాద్, జూన్ 11

హయిద్రాబాద్ రాష్ట్రంలో ఒకేఒక వ్యవసాయోన్నత పాఠశాల పర్భనీలో ఉన్నది. ఇది 1948 లో ప్రారంభించబడింది. యీ పాఠశాల 1954 జూన్ 14 వ తేదీనుంచి ఒక క్రొత్త అభివృద్ధిని పొందనున్నది. ఆ తేదీనుంచి ఈ పాఠశాలలో వ్యవసాయ తరగతులలో సర్టిఫికెట్టుకోర్సు ప్రవేశపెట్టబడుతున్నది. ఈ తరగతులకు విద్యాశాఖాఉపసంచాలిణి శ్రీమతి నంగం లక్ష్మీబాయిగారు ప్రారంభోత్సవము జరుపుతున్నారు.

హెచ్.యస్.సి. (వ్యవసాయం) కోర్సు మెట్రిక్యులేషన్‌తో సమానమయినది. ఆ విధంగా మెట్రిక్యులేషన్‌తో సమానమని ఉస్మానియా విశ్వవిద్యాలయం హయిద్రాబాద్ ప్రభుత్వముకూడా గుర్తించినవి. ఈకోర్సుకు ప్రవేశ నియమావళి అకడమిక్ హైస్కూలులో 8, 9, 10 తరగతుల ప్రవేశ నియమావళివలెనే యుండును. ఈ కోర్సుతీసుకొని చదివినవారు సెకండరీ ఎడ్యుకేషన్‌బోర్డువారి హెచ్.ఎస్.సి. (ఎగ్రికల్చర్) పరీక్షకు కూర్చుందురు.

వజీఫా ఫారాల నెంబర్లు

చాలామంది వజీఫా ఫారాల పి.పి. ఓనంబర్లు, వజీఫామొత్తం, డి.ఎన్. నంబర్లు, వారి, నివాసం, చిరునామా వగైరాలు తెలుపకుండా దరఖాస్తులద్వారా ప్రాతినిధ్యాలుచేస్తున్నకొన్ని కేసులు దృష్టికివచ్చినవి. వారి ప్రాతినిధ్యాలు, దరఖాస్తులపైన తక్షణమే అమలుజరుగవలెనంటే పైనతెలుపబడిన వివరాలన్నిటితో దరఖాస్తులుపంపుట అవసరము.

దరఖాస్తుదారులు పి. పి. ఓ నంబరు, వజీఫామొత్తం, టి. యస్ నంబరు మొదలయినవి తమవద్దకూడా ఉంచుకొనడంవల్ల పి. సి. ఓ పి. సి. నంబర్లు లేనప్పటికి అసౌకర్యము కలుగబోదు.

పాతగిర్ని కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్

ఈనెల తుది వారంలో పంచబడుననికమీషనర్ హామీ

హయిద్రాబాద్, జూన్ 11

ప్రభుత్వానికి మోయి ఓల్డు మిల్లు వర్కర్సు యూనియన్‌కు మధ్య చాలా నాళ్ళనుండి సైవిషయమై చర్చలు జరుగుచుండెను. 10-6-54 నాడు యూనియన్‌యొక్క వైస్ ప్రెసిడెంట్ ఎస్. సాంబమూర్తిగారు రీజనల్‌ప్రొవిడెంట్ ఫండ్ కమీషనర్ శ్రీ అహ్మద్ అలీ మిర్జాగారితోను లేబర్ సెక్రటరీ శ్రీ ఎ. లతీఫ్‌రజ్వీ గారితోను ఈ విషయమై చర్చించారు, చర్చల సందర్భములో పై అధికార్లు ఈహామీని ఇచ్చారు. కార్మికులకు డబ్బు పంచడం విషయంలో పూర్తి ఏర్పాట్లన్ని చేయబడినవి. కార్మికులకు రావలసిన దాదాపు 1న్నర లక్ష రూపాయల చెక్కులపై సంతకంగూడ జరిగింది. డబ్బు పంచుటకు ప్రోవిడెంట్‌ఫండ్ ఇన్స్పెక్టర్‌కు ఆర్డర్స్ జారిచెయ్యబడినవి. మద్రాస్ నుండి అకౌంటుఫారాలు ఆడిట్‌అయి రాగానే డబ్బు పంచబడును. మద్రాస్ నుండి ఫారాలకై ఎదురుచూడడంజరుగుచున్నది.

మేరుమహాసభ

హయిద్రాబాద్, జూన్ 11

రెండురోజులు సమావేశమైన మేరు మహాసభ జూన్ 7 తో ముగిసినది. ఈ సభలో మూడు తీర్మానాలు గావించబడినది.

మొదటి తీర్మానంలో హాస్టలుభవన నిర్మాణం జరగాలని కె.వి. పండరినాథ్ గారు సూచించారు. ఈహాస్టలు చుట్టుపట్ల గ్రామాలనుండి చదువులకై హయిద్రాబాద్ వచ్చేవిద్యార్థులకు వినియోగపడుతుంది.

రెండవ తీర్మానం: వివాహాము మరియు తదితర కార్యక్రమాలపాలకై యివ్వబడు విరాళాలు, కార్యక్రమ సంఘానికే చేరాలి. కుట్టుపనివారిపై విధింపబడిన వృత్తిపన్ను సడలింపబడాలని శ్రీఎస్.బి.గిరిగారు మూడవ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

తరువాత కార్యక్రమ వివరణల పట్టికను పండరినాథ్‌గారు సభముందుంచారు. దీనిపై చర్చజరిగింది. మేరుజాతి కోసం పాటుపడుతూ ఈ కార్యనిర్వహణ సంఘంలో మెంబర్లుగా చేర్చుకొనబడాలని పండరినాథ్‌గారు సూచించారు.

నాలుగు గంటల చర్చానంతరం కార్యోపక్రమణకు సభ ఆమోదించింది. ఈసభలో రు.1800/- దాకాహాస్టలు భవననిర్మాణానికై వసూలుచేయబడింది.

తరువాత శ్రీ రంగనాయకులుగారి అధ్యక్షతతో యువక సమావేశం ఒకటి జరిగింది.

ఈసమావేశంలో యువకుల పురోగమనాభివృద్ధులగురించి చర్చించబడినది.

తరువాత పండరినాథ్‌గారు మాట్లాడుతూ మేరు జాతియువకులు, తమ సంఘాభివృద్ధికై సాయశక్తులకృషిచేయాలని చెప్పారు.

మొదటి మేరునారికసమావేశంలో శ్రీ టి. నరసింహులుగారు మేరు సంఘ అధ్యక్షులుగ ఎన్నికైరి.

ఎన్నికైన మిగిలినవారు:-

ఉపాధ్యక్షులు:- శ్రీ ఎస్.ఆర్. గుంటి,మరియు శ్రీమతిసుమనాబాయి గారలు, జనరల్ సెక్రటరీలు:. శ్రీయుతులు పండరినాథ్,కె.వి.కేశవులు,రంగనాయకులు, కోశాధికారి శ్రీ ఏపూరి బాలరాజయ్య మరి ఏడుగురు కూడా ఎన్నుకోబడిరి.

భూమి పంపిణీ

హయిద్రాబాద్, జూన్11

హయిద్రాబాద్ భూదాన యజ్ఞ నమితి సభ్యులయిన శ్రీ గురుదర్శన్ దాస్ నర్సేనాగారు ఇప్పటివరకు 80 ఎకరముల భూమిని 19 కుటుంబాలకు పంచిపెట్టారు.

నిర్మల్ సిటీ మునిసిపాలిటీ

అధికారావరణలోవల స్థిరాస్తిమారకముపై, ఆస్తివిలువలో 2 శాతంపన్ను తత్ప్రకటన అధికార గజెటులో ప్రచురింపబడిన నెలరోజుల తరువాతనుంచి వసూలుచేయబడుతుందని స్థానికపరిపాలనాశాఖ ప్రకటిస్తున్నది.

1954 మే నెలలో బాగేఆమ్‌లో నిహాల్ మ్యూజియమును చూచుటకు 24,460 మంది వచ్చారు.

ముదిరాజ కులస్థుల అభివృద్ధి అవకాశాలు

ప్రభుత్వాలు శ్రద్ధవహించాలని శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ అభ్యర్థన

హయిద్రాబాదు, జూన్ 11

"భారతరాజ్యాంగము వెనుకబడిన జాతులకు విద్యా ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధిసాధించుటకు అనుకూలములైనసౌకర్యములను కలగించుచున్నది. ఈ అవకాశమును సద్వినియోగపరచుకొనుటకు వెనుకబడినతరగతులవారందరు జాగృతివహించడము అవసరం. ముదిరాజజాతిని కూడా భారత, రాష్ట్రప్రభుత్వాలు వెనుకబడినతరగతులపట్టికలోచేర్చి ఆసౌకర్యములలో భాగంపొందుటకు అవకాశమునుకల్గించినవి. ముదిరాజసంఘము సంతుచితేమైనసంతృప్తికాదు. భారతదేశచరుతటిలోను వివిధపేర్లతో పిలువబడుతూ చెదిరిపోయిఉన్న ముదిరాజజాతిని సమైక్యపరిచి చెల్లాచెదరైపోయిన జాతిశక్తిని ఏకీకృతంచేసి ఒకే ఒక అఖిలభారతవేదికను స్పష్టించడం ముదిరాజసంఘ ముఖ్యోద్దేశం. ముదిరాజజాతికి యీప్రజాస్వామ్యయుగంలో ఇతరకులాలతోపాటు సమానమైనస్థానమును సంపాదించుట ముదిరాజసంఘకర్తవ్యం"అని యీ వేళ రాంకోట్‌లోని మహిళా నవజీవన మండలిభవనంలో ప్రారంభమైనఅఖిల భారత ముదిరాజ మహాసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ సంఘ ఆశయాన్ని వివరించారు.

శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ తమ అధ్యక్షోపన్యాసంలో ఇంకా ఇలా వివరించారు:

"హయిద్రాబాదులో ఒక కోటి మంది వెనుకబడ్డ ప్రజలున్నారు. వీరి అభివృద్ధికొరకు కల్దారు ఒక లక్ష డెబ్బైనేలరూపాయలుమాత్రమే కేటాయించిఉండడం అన్యాయం. భారత ప్రభుత్వ విద్యాశాఖ ఒకలక్ష రూపాయలగ్రాంటు మంజూరుచేసింది. ఈ విధంగా గతసంవత్సరం రెండులక్షల 70 నేల రూపాయలు హయిద్రాబాద్‌లోని వెనుకబడ్డతరగతులకు కేటాయించబడినవన్నమాట ఈ మాత్రపు ఆర్థిక సహాయంసరిపోదు. కాబట్టి ప్రభుత్వం బడ్జెటు పునఃపరిశీలనచేసి ఇందుకొరకు ఎక్కువధనాన్ని కేటాయించుట సమంజసం. కనీసం ఇందునిమిత్తం ఒకకోటి రూపాయలైనా ప్రత్యేకించి ఉంచుట న్యాయము.

విద్యా విషయంకంగా ఆంధ్ర, మద్రాసు ప్రాంతాలలో ముదిరాజుల పరిస్థితి కొంతవరకు మెరుగుగా ఉండవచ్చు; కాని హయిద్రాబాదులో మాత్రం 25 లక్షలమంది ముదిరాజజాతివారిలో నూటికి ఒక్కరైనా విద్యావంతులు లేరు. హయిద్రాబాదు ప్రభుత్వంవిద్యాశాఖపైన కోట్లకొలది రూపాయలుఖర్చుపెడుతున్నది. అన్ని వర్గాలవారికికూడా విద్యావకాశాలు కల్పించబడుతున్నవి. కాని ముదిరాజజాతిమాత్రం నిర్లక్ష్యముచేయబడింది. ప్రభుత్వం నల్లగొండ, వరంగల్, కరీంనగరం, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోఉన్న ముదిరాజ విద్యార్థులు వసతిగృహములకు విద్యగరిపే ప్రయత్నం చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆంధ్ర, మద్రాసు, బొంబాయి, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలుకూడా ముదిరాజజాతి వారికి ఉన్నతవిద్యావకాశాలు కలగజేస్తూ ఉండవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

హైద్రాబాదులోని అనేకవిద్యాలయాలలో విద్యాభ్యాసం చేస్తున్న ముదిరాజ యువజనులకందరికీ ఒక కేంద్రవసతిగృహము ఉండటం చాలా అవసరం. ముదిరాజవిద్యార్థుల నేటి ఈ అవసరాన్నిగ్రహించి హాస్టలు నిర్మాణప్రయత్నానికి ఉపక్రమించుట మన తక్షణ కర్తవ్యం.

హరిజనులకు భూదానంవల్ల లభించినభూములు,గాయిరాన్, పోరంబోకు, ఖారజు ఖాతాభూములు ఇచ్చినట్లే వెనుకబడినతరగతులతోపాటు ముదిరాజులకుకూడా భూములు ఇవ్వవలెనని ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము. ముదిరాజులకుకూడా ఇతరులకువలెనే వ్యవసాయ పరికరాలు ఎరువు, తక్కావీఅప్పులు మొదలగునవి ఇవ్వవలెను. ముదిరాజ జాతీయులు చాలామంది గ్రామాలలో మస్కూరి, తలారి, కావలికార్లు, సీరడిమొదలైన పేర్లతో అనాదిగా పనిచేస్తూ వస్తున్నారు.

మునిసిపాలిటీ కార్మికుడు నెలకు 60 రూపాయలజీతం పొందుతున్నాడు. కాని మస్కూరి కావలికారు మొదలైనవారికి నెలజీతం మూడురూపాయలు! ఈఅన్యాయాన్ని అంతమొందించవలెనని గ్రామసేవకులైన వీరికనీసం నెలకు 50 రూపాయలజీతం మిత్తమివ్వాలని, నోరులేని ఈఅమాయకులపైన పటేలు పట్వారీలు తదితర అధికారులుచేసే అక్రమాలను అరికట్టవలెనని నేను హయిద్రాబాదు ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పారిశ్రామికాభివృద్ధి పథకాలవిషయమై ముదిరాజులకు ప్రభుత్వం సాధ్యంకాగల సహాయంచేస్తే వారు సహకారసంఘాలద్వారా ఆశయసిద్ధికి దోహదంచేయగలరు.

ప్రజాస్వామికసూత్రాలననుసరించి ప్రజోద్యమంద్వారా మాహక్కులను రాబట్టుకొనుటకు ఉద్యమమైనానరే లేవదీయొటకు మేము సన్నద్ధులైయుండవలసిఉంటుంది. కాని ప్రభుత్వము అటిఅవకాశము ఏర్పడకుండా చూడగలదని విశ్వసిస్తున్నాను.

ముదిరాజులు ముత్యమువలె స్వచ్ఛంగా ప్రకాశవంతంగా ఉంటారని నానుడి. మేధస్సు, హృదయము, నిర్మలము ఉండవలెనంటే సత్యసంధతను అలవరచుకొనండి. పేరిమను ఉపాసించండి. ప్రపంచములోగల ప్రతిమానవుని ప్రేమవలనే సోదరునిగాచేసుకొనవచ్చును. పెద్దలనుగౌరవించుట నేర్చుకొనండి. వారి ఆశీర్వాదబలం మీకు చేకూరుతుంది. పూర్వులలో ఉండిన క్రమశిక్షణను అలవరచుకొనండి! మన యువజనులు, బాధ్యతగల పెద్దవారు ఇటువంటి సచ్ఛీలమును నీలిగియున్నవారైనట్లయితే మనజాతి సాంతము బాగుపడగలదు మళ్ళీ మనజాతి పూర్వవైభవాన్ని చేరుకొనగలదు."

శ్రీ వేంకటస్వామిగారి స్వాగతోపన్యాసం

అఖిలభారత ముదిరాజ మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బి. వెంకటస్వామి వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ స్వాగతోపన్యాసంలో ఇలా సెలవిచ్చారు:

హయిద్రాబాదు రాష్ట్రములో నున్న 25 లక్షలేగాక మొత్తం భారతదేశమందున్న రెండుకోట్ల ముదిరాజులు భారతదేశముయొక్క స్వాతంత్ర్యము నిలబెట్టుటకు సర్వదా సంసిద్ధులైయుండెదరు. ఇటీవల పాక్‌అమెరికా సైనిక ఒడంబడికవలన భారతదేశముపై పాకిస్తాన్ దాడి చేయునేమోయని శంకించబడుచున్నది. ఏదియెట్లయినను [illegible] దేశరక్షణకై [illegible] సైనిక శిక్షణనిచ్చి [illegible] ను అధి[illegible] లాభపడుచు[illegible]

భారతప్రభుత్వం ముదిరాజ సంఘం వారు అతి ప్రాచీనమైన ఉనికి తెగకు చెందినవారు. ఆంధ్రులమని చెప్పుకొని గర్వించుచున్నారు. ఆంధ్రుల చరిత్ర ప్రాచీనమై కాంతివంతమైనది. ఆంధ్రుల త్యాగపూర్వకమైనకృషిఫలవంతమై ఆంధ్రరాష్ట్రమేర్పడినది. ఇప్పుడు విశాలాంధ్రమునకై ఆందోళన జరుగుచున్నది. రాష్ట్రవిభజన సమస్య అందరిని ఆకర్షించినది. హయిద్రాబాద్‌రాష్ట్రం ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రభాగములతో కూడుకొనినది. భాషా ప్రాతిపదికననుసరించి తెలంగాణము ఆంధ్రప్రాంతములో లీనము కాతగినది. కాని కొందరు వ్యతిరేక భావమును ప్రకటించుచున్నారు. ఈ మహాసభ ద్వారా మనము విశాలాంధ్రను గురించి మన నిశ్చితాభిప్రాయమును ఈ విషయ పరిష్కారమునకైనియమింపబడినకమిటీకి అందజేయవలెను.

పోలీసుచర్య తరువాత హయిద్రాబాదు రాష్ట్రములో ప్రజాపరిపాలనా పద్ధతి ప్రవేశపెట్టబడినది. కేంద్రప్రభుత్వమువారు ప్రజాభిప్రాయమును పాటించక రైజ